నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం
సోమవారం
18-3-2024
పేజీలు 12

# న్యాయవాదులకు సబ్సిడీ ధరలకు ఇళ్ల స్థలాలు

## రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి




2 లో

# అనుమతి లేని ప్రకటలను వెంటనే తొలగించండి

- ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు పర్చాలి
- ఇంకా విధులో చేరని ఎన్నికల అధికారులపై తక్షణమే క్రమశిక్షణా చర్యలు
: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా



**విజయనగరం బ్యూరో, మార్చి 17, మేజర్ న్యూస్:** ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ స్థలాల్లో రాజకీయ ప్రకటనలతో ఉన్న హోర్డింగ్లను, పోస్టర్లు, కటౌట్లను తక్షణమే తొలగించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ ముఖేష్ కుమార్ మిగతా 2లో

# నేటి నుంచి ఒంటిపూట బడులు

**విశాఖపట్నం, మార్చి 17, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం నుంచి ఒకటోవ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఒంటిపూట బడులు నిర్వహించనున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున ఆదేశాలు జారీ చేశారు. ఇకపై ప్రతీ రోజు ఉదయం 7.45 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు నిర్వహిస్తారు. ఎస్.ఎస్.సి. రెగ్యులర్ పరీక్షా కేంద్రాలను కలిగి ఉన్న పాఠశాలల్లో తరగతులను మధ్యాహ్న సెషన్‌లో మాత్రమే నిర్వహించాలన్నారు. సాధారణ ఎస్.ఎస్.సి., ఓపెన్ స్కూల్ పరీక్షా కేంద్రాలు రెండింటినీ కలిగి ఉన్న ఒకటి నుంచి 9వ తరగతి వరకు నిర్వహించే పాఠశాలలకు 18వ తేదీ నుంచి సెలవులు ప్రకటించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వేసవిలో ఎండ వేడిమిని నివారించడానికి, పాఠశాలల్లో తగినంత తాగు నీరు అందుబాటులో ఉంచాలని ఇప్పటికే ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విద్యార్థులు వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని విద్యాశాఖను ప్రభుత్వం ఆదేశించింది. అయితే కొన్ని కార్పోరేట్ పాఠశాలలు మాత్రం ప్రభుత్వ



ఆదేశాలను ఏ మాత్రం ఖాతరు చేయడం లేదు. రెండు పూటలా పాఠశాలలు నిర్వహిం చేందుకు సన్నాహాలు చేస్తోంది. ప్రధాన మార్గాల్లో ఉన్న కార్పోరేట్ పాఠశాలలు మినహా వీధుల్లో ఉండే పాఠశాలలన్నీ తమకు నచ్చినట్టుగా వ్యవహరిస్తున్నాయని అధికారులు అంటున్నారు.









# అనుమతి లేని ప్రకటలను వెంటనే తొలగించండి

మొదటిపేజీ తరువాయి

మీనా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. ప్రత్యేకించి రాష్ట్ర సచివాలయం పరిసర ప్రాంతాల్లోను, కరకట్ట మార్గంలోనూ అనుమతి లేకుండా ఉన్న హోర్డింగులను ఇక ఏమాత్రము ఆలస్యం చేయకుండా తక్షణమే తొలగించాలని గుంటూరు జిల్లా కలెక్టర్ను ఆయన ఆదేశించారు. ఇంకా విధుల్లో చేరని ఎన్నికల అధికారులపై తక్షణమే క్రమశిక్షణా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. శనివారం సాయంత్రం ఎన్నికల షెడ్యూలు ప్రకటించిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా అమల్లోకి వచ్చిన ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు పర్చేందుకు జిల్లా ఎన్నికల అధికారులు తీసుకుంటున్న చర్యలను ఆదివారం రాష్ట్ర సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం ఎన్నికల షెడ్యూలు ప్రకటించి నప్పు నుండి 24 గంటల్లో ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ స్థలాల్లోను మరియు 48 గంటల్లో ప్రైవేటు వ్యక్తుల స్థలాల్లోనూ అనుమతి లేకుండా ఉన్న రాజకీయ ప్రకటనలను తొలగించాల్సి ఉందన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ ఈ నియమ నిబంధనలను పటిష్టంగా అమలు పర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని జిల్లాలకు సంబందించి జిల్లా ఎన్నికల నిర్వహణ ప్రణాళికలు ఇప్పటి వరకూ తమకు అందకపోవడం వల్ల రాష్ట్ర ఎన్నికల నిర్వహణ ప్రణాళికను సమగ్ర స్థాయిలో రూపొందించలేక పోయామనే విషయాన్ని సంబందిత జిల్లాల ఎన్నికల అధికారులు గుర్తించాలన్నారు. ఈ విషయంలో ఇంక ఏమాత్రము ఆలస్యం చేయకుండా నేటి సాయంత్రం లోపు తమ కార్యాలయానికి జిల్లా ఎన్నికల నిర్వహణా ప్రణాళికలను పంపాలని ఆదేశించారు. సి-విజిల్లో అందే ఫిర్యాదులపై 100 నిమిషాల్లోపు, ఎన్నికల సంఘం నుండి అందే ఫిర్యాదులపై అదే రోజు, మీడియాలో ప్రచురితమయ్యే ఫిర్యాదులపై మరి యు ఇతర ఫిర్యాదులపై 24 గంటల్లో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రా ష్ట్ర హైకోర్టులో దాఖలైన పలు కేసులపై తీసుకున్న చర్యలను ఆయన సమీ క్షిస్తూ కేసులకు సంబందించి వాస్తవ నివేదికను తమకు వెంటనే అందజేస్తే తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. సెక్టోరల్ అధికారులకు మెజిస్టీరి యల్ అధికారులు ఇచ్చే ప్రతిపాదనలను వెంటనే హోమ్ శాఖకు పంపాల ని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ బి సహాదిత్ వెంకట్ త్రివినాగ్, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ డి అనిత తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులకు సబ్సిడీ ధరలకు ఇళ్ల స్థలాలు

**విశాఖపట్నం, మార్చి 17, మేజర్‌న్యూస్:** న్యాయవాదులకు సబ్సిడీ ధరలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే ఆలోచనను వైఎస్సార్ కాంగ్రెస్ చేస్తుందని రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. విశాఖపట్నం ఉడా చిల్డ్రన్ థియేటర్ లో ఆదివారం జరిగిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ న్యాయ విభాగం ఉత్తరాంధ్ర జిల్లాల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమాజంలో లాయర్ పాత్ర మరువలేనిది. ఆ వాస్తవాన్ని గుర్తించే ముఖ్యమంత్రి జగన్ యువ న్యాయవాదుల కోసం లా నేస్తం పథకాన్ని తీసుకువచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, విశాఖ ఎంపీ ఎం వి వి సత్యనారాయణ, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, జోనల్ ఇన్చార్జీలు మహేశ్వర రెడ్డి, వాసుదేవ రావు, వైఎస్సార్ కాంగ్రెస్ విశాఖ లోక్ సభ అభ్యర్థి బొత్స ఝాన్సీ, విశాఖ ఉత్తర అభ్యర్థి కే కే రాజు, వి ఎం ఆర్ డీ ఏ ఛైర్మన్ సనపల చంద్రమౌళి, సంఘం నేతలు గణేష్, అంజనీ కుమార్, ఎం ఏ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీలో 'డయల్ యువర్ మేయర్' 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాలు రద్దు

### జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ

**విశాఖపట్నం, మార్చి 17, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం, జోనల్ కార్యాలయాల లో ప్రతి సోమవారం నిర్వహించే జగనన్నకు చెబుదాం,డయల్ యువర్ మేయర్, కార్యక్రమాలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి సందర్భంగా రద్దు చేయడమైనదని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ పత్రికా ప్రకటన ద్వారా నగర ప్రజలకు ఆదివారం తెలిపారు. రాష్ట్రంలో పార్లమెంటు, అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరుగబోతున్నందున, ఎన్నికల కమిషన్ శనివారం ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేసిందని కమిషనర్ తెలిపారు. జీవీఎంసీలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమం, ప్రతి నెల రెండు, నాలుగు సోమ వారాలలో నిర్వహిస్తున్న "డయల్ యువర్ మేయర్" కార్యక్రమాలు రద్దు పరచడమైనదని జీవీఎంసీ కమిషనర్ నగర ప్రజలకు తెలియజేశారు. కావునా, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున, ఇకపై జీవీఎంసీ ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమాల్లో, ఎటువంటి అర్జీలను జీవీఎంసీలో స్వీకరించబడవని, ఈ విషయాన్ని నగర ప్రజలు గమనించవలసిందిగా కమిషనర్ నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఏఎంఎఫ్ఐ, సెబీ ఆధ్వర్యంలో భారత్ నివేష్ రన్ మారథాన్

**విశాఖపట్నం, మార్చి 17, మేజర్‌న్యూస్:** అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇండియా (ఏఎంఎఫ్ఐ ) సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ ) సంయుక్తంగా భారత్ నివేష్ రన్ మారథాన్‌ను ఆదివారం నగరంలోని ఆర్కే బీచ్ రోడ్ లో నిర్వహించాయి. భారత్ నివేష్ రన్‌ను సెబీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి రామ్ మోహన్ రావు, ఏఎంఎఫ్ఐ చీఫ్ ఎగ్జిక్యూటివ్ వెంకట్ చలసాని ఈస్టర్న్ నేవల్ కమాండ్ కమాండ్ రీఫిట్ ఆఫీసర్ కమాండర్ ఎస్. సబేశన్‌తో కలిసి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంఎఫ్ఐ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకట్ చలసాని మాట్లా డుతూ ఆర్థిక అక్షరాస్యత శారీరక దృఢత్వం రెండింటినీ ప్రోత్సహించడానికి ఈ రన్ రూపొందించబడిందన్నారు. ఈ మారథాన్‌లో దాదాపు 4000 మంది పాల్గొన్నారన్నారు. సమాజంలో ఆర్థిక విద్య ఆరోగ్యం రెండింటికీ పెరుగుతున్న ప్రాముఖ్యతను నొక్కి చెప్పారన్నారు. జోధ్‌పూర్, తిరుచిరాపల్లి (త్రిచ్చి), గౌహతి, ఇండోర్ ఇప్పుడు విశాఖపట్నంతో సహా పలు నగరాల్లో విస్తరించి ఉన్న ఈ మారథాన్ నేటి శక్తివంతమైన ఫైనాన్షియల్ ల్యాండ్‌స్కే ప్‌లో పెట్టుబడిదారుల విద్య యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. వ్యక్తిగత సామాజిక శ్రేయస్సును



పెంపొందించడంలో పెట్టుబడిదారుల అవగాహన యొక్క కీలక పాత్రను నొక్కి చెప్పారన్నారు. ఆయన మాట్లాడుతూ "నేటి సమకాలీన ప్రకృతి దృశ్యంలో, పెట్టుబడిదారుల అవగాహన ఆర్థిక శ్రేయస్సుకు మూలస్తంభంగా నిలుస్తుందన్నారు. భారత్ నివేష్ రన్ వంటి ఈవెంట్‌ల విజయం ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడం పెట్టుబడిదారులకు సాధికారత కల్పించడంలో మా అచంచలమైన నిబద్ధతను నొక్కిచెబుతున్నాయనీ చెప్పారు

# దోశ కోసం గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్

## 100 సంవత్సరాలు వేడుక జరుపుకున్న ఎంటిఆర్

**విశాఖపట్నం, మార్చి 17, మేజర్‌న్యూస్:** తమ 100 సంవత్సరాల ప్రయాణాన్ని పురస్కరించుకుని, ఎంటిఆర్ ఫుడ్స్ ఇప్పుడు అతి పొడవైన దోశ కోసం లోర్మాన్ కిచెన్ ఎక్విప్‌మెంట్స్ భాగస్వామ్యంతో కొత్త గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ టైటిల్ హోల్డర్‌గా నిలిచినట్లు ప్రకటించింది. ఎంటిఆర్ యొక్క సిగ్నేచర్ రెడ్ రైస్ పిండిని దాని బొమ్మసాంద్ర ఫ్యాక్టరీలో ఈ ప్రతిష్ఠాత్మక దోశ ను సిద్ధం చేయడానికి ఉపయోగించారు. ఎంటిఆర్ యొక్క క్యూసిన్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ మార్గదర్శకత్వంలో అనుభవజ్ఞులైన నిపుణులు వర్ధమాన పాకశాస్త్ర ప్రతిభావంతులతో కూడిన 75 మంది చెఫ్‌ల బృందం ఈ రికార్డును సృష్టించిందనీ ఎంటిఆర్ సంస్థ సీఈఓ సునయ్ భాసిన్ చెప్పారు. ఈ రికార్డ్-బ్రేకింగ్ ప్రయత్నం బ్రాండ్ యొక్క కలినరీ పనితనం ప్రతిబింబిస్తుంది దక్షిణ భారత ఆహారంలో దాని నైపుణ్యాన్ని ప్రదర్శిస్తుం దన్నారు. భారతదేశం అంతటా ప్రజల హృదయాలు రుచుల పరంగా దోశ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని కలిగి ఉందనీ, ఈ చారిత్రాత్మక సందర్భానికి సరైన




కేంద్రంగా పనిచేస్తుందన్నారు. ఇది తమకు చాలా గర్వకారణం అని, తాము 100 అడుగుల దోశ కోసం ప్రయత్నించాలనుకున్నామని, కానీ అధిగమించాము 123 అడుగుల దోశ ను సృష్టించామన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక దోశ అనేది మన వారసత్వం అనేక తరాల నుండి మనం పొందుతున్న ప్రేమ యొక్క వేడుక అన్నారు. దోశ మొదటి నుండి ఎంటిఆర్ వారసత్వంలో ఒక భాగం అని, నేటికీ ఎంటిఆర్ యొక్క అత్యంత ఇష్టపడే ఉత్పత్తులలో ఇది ఒకటి అని తెలిపారు.

# బాధితులకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యం

## హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్యామ్ ప్రసాద్

**అనకాపల్లి, మార్చి 17, మేజర్‌న్యూస్:** బాధితులకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యంగా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ పనిచేస్తుందని కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్యామ్ ప్రసాద్ అన్నారు. అనకాపల్లి పట్టణంలోని వైఎంవీఏ హాల్ లో ఆదివారం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనకాపల్లి జిల్లా పరిధిలో వందల సమస్యలు ఉన్నాయని, రాజ్యాంగం కల్పించిన హక్కులకు భంగం కలిగేలా సమస్యలు ఉన్నప్పుడు న్యాయస్థానాల ద్వారా సత్వర న్యాయం అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అనకాపల్లి చుట్టు పక్కల మండలాలు, గ్రామాల లో భూములు, ఆరోగ్య, విద్యా, వైద్య తదితర సంభందిత సమస్యలు ఎక్కువ గా ఉన్నాయని అన్నారు. బాధితులకు న్యాయం చేయడానికి చట్టం ఏ విధం గా సహకరిస్తుంది అని తెలియజేసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చనున్నామని అన్నారు. ముఖ్యంగా మానవ హక్కుల కౌన్సిల్ లక్ష్యం మనం జీవించాలి ఇంకొకరిని మంచి జీవితం అందించాలి అని, చట్టం ఎక్కడైతే గట్టిగా అమలు అవుతుందో అక్కడ బాధితులకు న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రజలు జీవించి ఉండే పరిసర ప్రాంతాల్లో పరిశ్రమల నెలకొల్ప దం హక్కుల భంగమే అని అన్నారు. జీవించే హక్కుకు భంగం కలిగించే ఏ సమస్య అయినా మా దృష్టికి తీసుకువేస్తే అవసరం




అయితే జాతీయ మానవ హక్కుల కమిషన్ దృష్టికి తీసుకువెళ్లి మేజర్ సమస్యలను రాజకీయాలకు అతీతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తాం అన్నారు. స్టేట్ ఎక్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ ఎస్వీ రమణ మాట్లాడుతూ జీవించడానికి ప్రతి ఒకరికి హక్కును రాజ్యాంగం కల్పించిందని, వాటితో పాటు బాలల హక్కులు, మానవ హక్కులు తదితరవి ఉన్నాయని అన్నారు. వచ్చే నెల 21 వ తేదీన అనకాపల్లిలో ఇదే హాలులో హక్కులపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు కె పైడిరాజు రెడ్డి, అర్ సత్య శ్రీ, ఎస్వీ మధు, ఎన్ అప్పారావు, డాక్టర్ సీఎస్ కుమార్, వి సురేష్, ఎం.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి విధిగా పాటించాలి

**పార్వతీపురం, మార్చి 17, మేజర్‌న్యూస్:** సాధారణ ఎన్నికల కోడ్ ప్రకటించడం జరిగిందని, ఎన్నికల నియమావళి విధిగా పాటించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా అన్నారు. జిల్లా కలెక్టర్లతో ప్రధాన ఎన్నికల అధికారి ఆదివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చినందున బహిరంగ ప్రదేశాల్లో పోస్టర్లు, బ్యానర్లు తదితర ప్రచార సామగ్రి తక్షణం తొలగించాలని ఆదేశించారు. ఎన్నికల నియమావళి అమల్లో లక్ష్యం చేయరాదని ఆయన అన్నారు.

**ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రిటర్నింగ్ అధికారులు –** పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్, పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, పాలకొండ రెవిన్యూ డివిజనల్ అధికారి ఎ వెంకట రమణ, అదనపు ఎస్పీ డా ఓ దిలీప్ కిరణ్, ఇన్ ఛార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి జి కేశవ నాయుడు, ఎస్డిసి ఆర్ సూర్యనారాయణ, నోడల్ అధికారులు – జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా ఉద్యాన అధికారి కె.ఎస్.వర ప్రసాద్, జిల్లా సహకార అధికారి పి శ్రీరామ మూర్తి, జిల్లా మత్స్య శాఖ అధికారి వి. తిరుపతయ్య, జిల్లా రవాణా అధికారి సి. మల్లిఖార్జున రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి ఎం.వి.కరుణాకర్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు పర్చాలి

## జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**పాలకొండ, మార్చి 17, మేజర్‌న్యూస్:** ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు పర్చాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్ అన్నారు. ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ స్థలాల్లో రాజకీయ ప్రకటనలతో ఉన్న హోర్డింగ్ లను, పోస్టర్లు , కటౌట్లను తక్షణమే తొలగించాలని ఆయన స్పష్టం చేశారు. సాలూరు, పాలకొండ పట్టణాలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలును రిటర్నింగ్ అధికారులు మరియు పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్, రెవిన్యూ డివిజనల్ అధికారి ఎ వెంకట రమణతో కలసి ఆదివారం పరిశీలించారు. అనుమతి లేకుండా ఉన్న హోర్డింగులను ఏ మాత్రము ఆలస్యం చేయకుండా తక్షణమే తొలగించాలని ఆయన ఆదేశించారు. శనివారం సాయంత్రం ఎన్నికల షెడ్యూలు ప్రకటించిన వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ నియమ నిబంధనలను పటిష్టంగా అమలు పర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. సి-విజిల్ లో అందే ఫిర్యాదులపై 100 నిమిషాల్లోపు, ఎన్నికల సంఘం నుండి అందే ఫిర్యాదులపై అదే రోజు, మీడియాలో ప్రచురితమయ్యే ఫిర్యాదులపైన ఇతర ఫిర్యాదులపై 24 గంటల్లో చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఎన్నికల నియమావళి అమల్లో ఎటువంటి అలసత్వం వహించారని ఆయన స్పష్టం చేశారు.

# సదా మీసేవకు 'సిద్ధం'.. నిండు మనసుతో ఆశీర్వదించాలి

### - కురుపాం ఎమ్మెల్యే అభ్యర్థిగా పుష్పశ్రీవాణికి అవకాశం

### - హర్షం వ్యక్తం చేస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు

**గరుగుబిల్లి, మార్చి 17, మేజర్‌న్యూస్:** కురుపాం నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులుగా రెండుసార్లు గెలుపొందిన పాముల పుష్ప శ్రీవాణికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మూడవసారి అవకాశం కల్పించింది. తాను నమ్మిన ప్రజలకు, పార్టీకి సేవ చేయాలనే దృక్పథంతో ముందడుగు వేసిన పుష్పశ్రీవాణికి రెండవ దఫా ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి పదవిని కట్ట బెట్టారు. ఇడుపులపాయ లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సమక్షం లో శనివారం వెలువడిన అభ్యర్థుల జాబితాలో పుష్పశ్రీవాణి పేరు ప్రక టించడంతో నియోజ కవర్గం చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకు లు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. అప్పట్లో మొదటి దఫా ఎమ్మెల్యేగా పోటీ చేసిన సమ యానికి పుష్పశ్రీవాణి రాజకీ యాలకు కొత్త అయిన ప్పటికీ రెండుసార్లు కురుపాం నియో జకవర్గంశాసన సభ్యులుగా పనిచేసి ప్రజల మన్ననలను పొందారు. అదే విధంగా ఎవరికి ఏకష్టం వచ్చినా తానున్నానంటూ ముం దు ఉండే లక్షణాలు ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి సొంతం. ఎన్నికలు ఎప్పు డు వచ్చినా తమ అభిమాన నాయ కురాలు అయిన పుష్ప శ్రీవాణిని గెలిపించు కునేందుకు సిద్ధంగా ఉన్నామని అంటున్నారు. జగన్మో హన్ రెడ్డి సర్కారు ఇచ్చిన హామీల్లో 99 శాతం మేర నెరవేర్చ డంతో పా టు నవరత్నాలు పేరిట ప్రతి ఇంటికి సంక్షేమం అందించడం పుష్ప శ్రీవా ణికి కలిసి వచ్చిన అంశముగా పలువురు పేర్కొంటు న్నారు. పుష్పశ్రీ వాణికి మూడవసారి అధిష్టానం టికెట్ కట్టబెట్టడం పట్ల మండ ల పరిష త్ అధ్యక్షులు ఉరిటి రామారావు, ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూ జీ నాయుడు తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ ఈదపా ఎమ్మెల్యేగా పుష్పశ్రీవాణిని గెలిపించు కుంటా మని పేర్కొంటున్నారు.



# ఫేర్వెల్ ఫంక్షన్‌లో విద్యార్థుల కొట్లాట

### - విద్యార్థి తలకు బలమైన గాయం

### - సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో

**లక్కవరపుకోట, మార్చి 17, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో గల ఎల్ కోట ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణలో మరో పదో తరగతి విద్యార్థి తలకు బలమైన గాయాలయి ఆసుపత్రి పాలైన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఇందుకు సంబంధించి అజ్ఞాత వ్యక్తి తీసిన వీడియో సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతుంది. వివరాల్లోకెళ్తే... మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 13 న ఫేర్వెల్ ఫంక్షన్ జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు డాన్స్ చేస్తున్న సమయంలో ఒకరి చెయ్యి ఒకరికి తగలడంతో ఘర్షణ మొదలైంది. ఈ ఘర్షణలో పదో తరగతి విద్యార్థి కంపర నవదీప్ తలపై వేరే అబ్బాయి రాయితో బలంగా కొట్టాడు. రెండో దెబ్బ కొట్టే సమయంలో హెడ్ మాస్టర్ వస్తున్నారంటూ మరో విద్యార్థి అడ్డగించాడు. నవదీప్ తలకు బలమైన గాయం అవ్వడంతో స్థానిక పి హెచ్ సికి తరలించారు. అక్కడనుండి మెరుగైన వైద్యం కోసం శృంగవరపుకోట సిహెచ్సికి తీసుకువెళ్లారు. ప్రధానోపాధ్యాయులు ఏ వేణుగోపాలరావు వద్ద విలేఖరులు ప్రస్తావించగా తమకు ఎటువంటి సంబంధం లేదని పొంతనలేని సమాధానమిచ్చారు.పాఠశాల ఆవరణలో జరిగిన విద్యార్థుల గొడవ జరిగే సమయం లో ప్రధానోపాధ్యాయుడు ఇతర ఉపాధ్యాయులు అక్కడే వున్నారు అని సమాచారము

సూర్య పార్వతీపురం

## జిల్లా కేంద్రంలో ఎన్నికల కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు

**పార్వతీపురం, మార్చి 17, మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణ దృష్ట్యా జిల్లా కేంద్రంలో ఎన్నికల కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 08963-796126,293046మరియు జిల్లా ఎస్పీ కార్యాలయము నందు 8977519101 నెంబర్లతో కంట్రోల్ రూమ్ లను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ఎన్నికలవేళ సంబంధిత ఏమైనా అంశాలపై ఫిర్యాదులు ఇతరత్రా విషయాలు తలెత్తితే ఆయా నెంబర్లకు సమాచారం ఇచ్చి పారదర్శకంగా సజావుగా ఎన్నికలు పూర్తయ్యేందుకు అందులో సహకరించాలని ఆ ప్రకటనలో కోరారు.

## కొత్తమ్మ తల్లి విగ్రహాలు తిరు వీధి మహోత్సవం



**సాలూరు, మార్చి 17, మేజర్ న్యూస్:** సాలూరు వెంటాడవేది నూతన ముగా శ్రీ కొత్తమ్మ తల్లి ఆలయ నిర్మాణము జరిగింది కొత్తమ్మ తల్లి ఉత్సవ విగ్రహాలను సాలూరు వేణుగో పాలస్వామి ఆలయము నుండి ఆదివా రము ఉదయము మెంటాడ వీధి భక్త బృందం మెయిన్ రోడ్డు మీదగా అమ్మవారు తిరిగి మహోత్సవం ఘనంగా నిర్వహించారు అనంతరము హోమ కార్యక్ర మాలు నిర్వహించారు శ్రీ కొత్తమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు పూజా కార్యక్రమాలు సోమవారం ఉదయం హోమ కార్యక్రమాలు అమ్మవారికి జలాభిషేకము మంగళవారం ఉదయం అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట అనంతరం మధ్యాహ్నం కోదండరామస్వామి ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించడానికి సాలూరు పట్టణము మరియు పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో రావాలని భక్త బృందం కోరుతున్నారు.

## తగరపువలసలో ఫార్త్ కమింగ్ ఎలక్షన్ మ్యాపింగ్ నిర్వహించిన భీమిలి సీఐ డి రమేష్



**తగరపువలస, మార్చి 17, మేజర్‌న్యూస్:** భీమిలి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి రమేష్ ఆధ్వర్యంలో తగరపువలస జనరల్ ఎలక్షన్ నిమిత్తం సెంట్రల్ ఫోర్స్ బలగాలు మరియు స్టేషన్ ఉన్నా పోలీస్ సిబ్బంది తో తగరపువలస పరిసర ప్రాంతాలలో మ్యాపింగ్ నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా సబ్ ఇన్స్పెక్టర్లు జి పైడిరాజు, హరీష్, కలసి ఫ్లాగ్ మార్క్ చేయడం జరిగింది.

17వ సూర్య

# శ్రీకాకుళం

## వైసీపీ బహిష్కృత నేతలోతుగెడ్డ చుట్టూ పాతపట్నం రాజకీయాలు

**కొత్తూరు, మార్చి 17, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం బహిష్కృత నేత జిల్లా వైసీపీ ఆర్థిక కార్యదర్శి లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు చుట్టూ తిరుగుతున్నట్లు వార్తలు విన్పిస్తున్నాయి. తులసీ వర ప్రసాదరావు, మరియు ఆయన అనుచరులతో తెలుగుదేశం నేతలు సంప్రదింపులు జరుపు తున్నట్లు తెలిసింది. తెలుగుదేశం పార్టీలో ఇరు వర్గాలు కూడా తులసీ వర ప్రసాద రావు ఆయన అనుచరుల మద్దత్తు కోసం మంతనాలు జరుపు తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. తెలుగుదేశం పార్టీకి తులసీ వర ప్రసాదరావు మద్దత్తు ఇస్తే సునాయాసంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతిని ఓడించ వచ్చునని దేశం నేతలు భావిస్తున్నారు.ఐతే కలమట కు అధిష్టానం టిక్కెట్ కేటాయిస్తే కొత్తూరు మండలంలో కళమటకు ససేమిరా మద్దతు వద్దని తులసీ వర ప్రసాద్ వర్గీయలు పట్టుబడుతున్నట్లు తెలిసింది.ఇదిలా ఉండగా లోతుగెడ్డ తులసిని ఆయన అనుచరులను దేశం పార్టీలోనికి చేరితే సముచిత స్థానం కల్పిస్తామని చంద్రబాబు సమక్షం లో పార్టీలో చేరాలని పార్లమెంట్ సభ్యులు రామ్మోహన్నాయుడు మంతనాలు జరిపినట్లు తెలిసింది.పాతపట్నం వైసీపీ టిక్కెట్ కోసం మొదటి నుంచి తులసీ తీవ్రంగా ప్రయత్నాలు చేశారు. నియోజకవర్గంలో స్థానిక నినాదం బలపరచి, కొత్తూరునుండి పాదయాత్ర ప్రారంభించి పార్టీని బలపరిచారు. ఎమ్మెల్యే శాంతి కి తులసీల మధ్య విభేదాలు తీవ్రతరం కావడంతో అధిష్టానం తులసీని పార్టీనుంచి బహిష్కరించింది.రెండవ సారి పాతపట్నం టిక్కెట్ రెడ్డి శాంతికి కేటాయించడం తో ప్రస్తుతం తులసీ వర్గం వైసీపీకి కొరకు రాని కొయ్యిగా తయారైంది. కొత్తూరు మండల పరిషత్ తులసీ అధీనంలో ఉంది, మొత్తం 20 మంది యంపిటిసి ల్లో పదిమంది తులసీ వెంట ఉన్నారు. ఇప్పటి తులసీ అనుచ రులు మద్దత్తు కోసం తులసీ తో పలువురు స్పంప్రదిస్తున్నారు.



వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భర్త గోగుల వరప్రసాదరావు, కొత్తూరు సర్పంచ్ పడాల లక్ష్మణరావు లు ఎమ్మెల్యే రెడ్డి శాంతి కి రాజాకీయంగా గత కొంతకాలం నుండి దూరంగా ఉంటున్నారు, ప్రస్తుతం వీరు రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ తో కొనసాగు తున్నారు. వీరికి ఎమ్మెల్యే శాంతికి మధ్య రాజీ కుదర్చడానికి నియోజకవర్గ పరిశీలకులు, డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. వీరు ఎమ్మెల్యే కు దూరం గా ఉన్నారు. కొత్తూరు మండలంలో వైసీపీ పరిస్థితి ఎదురీత దిశగా పయనిస్తుందని పరిశీలకులు భావిస్తున్నారు.

## ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున స్పందన రద్దు

### డిఆర్ఓ, ఎం గణపతి రావు

**శ్రీకాకుళం, మార్చి 17, మేజర్‌న్యూస్:** ప్రతీ సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న వినతుల స్వీకరణ (స్పందన) కార్యక్రమం తాత్కాలికంగా నిలిపివేయడం జరిగిందని తెలియజేసిన డిఆర్ఓ, ఎం గణపతి రావు. సాధారణ ఎన్నికలు 2024లి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతీ సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న వినతుల స్వీకరణ (స్పందన) కార్యక్రమం తాత్కాలికంగా నిలుపుదల చేయడం జరిగిందని ఎన్నికల ప్రక్రియ పూర్తి అయిన తరువాత తదుపరి తేదీ ప్రకటించడం జరుగుతుందని డిఆర్ఓ, ఎం గణపతి రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎల్. వి. ఆర్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో సత్యవరంలో ఎన్. ఎస్. ఎస్ ప్రోగ్రాం




**నరసన్నపేట, మార్చి 17, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని ఎల్విఆర్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నేటి నుండి జాతీయ సేవా పథకం ప్రత్యేక శిక్షణ శిబిరం సత్యవరం గ్రామంలో నిర్వహిస్తున్నారు. సామాజిక సేవా కార్యక్రమాన్ని సత్యవరం గ్రామంలో నేటి నుండి 24వ తేదీ వరకు ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుంది అని కళాశాల ప్రిన్సిపల్ ఎం ప్రసాదరావు తెలియజేశారు. ఈ ఎన్ ఎస్ ఎస్ శిబిరంలో అవగాహన ర్యాలీలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణ, మెడికల్ క్యాంపులు, సామాజిక చైతన్య కార్యక్రమాలను కళాశాల విద్యార్థులచే నిర్వహించనున్నట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం పిఓ పాగోటి మోహనరావు , అకాడమిక్ డైరెక్టర్ జి . వి జగన్నాథం తెలియజేశారు. ఈ ఎన్ఎస్ఎస్ సేవ కార్యక్రమాన్ని గ్రామస్తులు అవగాహనతో వినియోగించుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ ఎం ప్రసాద్ రావు విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యే శాంతి గెలుపు కోసం మండల నేతలు ప్రచారం



**కొత్తూరు, మార్చి 17, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం వర్గం నుండి రెండవసారి వైసీపీ టిక్కెట్ పోటీ చేస్తున్న రెడ్డి శాంతి విజయం కోసం కొత్తూరు మండల నేతలు దిమిలి, రాయల సచివాల యాల పరిది లో గ్రామాల్లో మండల వైసీపీ నేతలుల ప్రచారం నిర్వహించారు. జగన్మోహనరెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ ఇంటింటి ప్రచారం చేశారు. అదేవిధంగా పార్లమెంట్ అభ్యర్థి పేడాడ తిలక్ కు గెలిపించాలని మండల నేతలు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో వైసీపీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, కలమట రమేష్, కోపరేటివ్ డైరక్టర్ గార రాజుల నాయుడు, గండివలస ఆనందరావు, సర్పంచ్ పెదకోట సాదుబాబు, వి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## 'భారతీయ సేవారత్న' అవార్డు గ్రహీత యోగ గురువు హరి ప్రసాద్



**నరసన్నపేట, మార్చి 17, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం నడగాం గ్రామానికి చెందిన ప్రముఖ యోగా గురువు, ఆయుర్వేద వైద్యులు గొట్ట హరిప్రసాద్ వంశీ ఈవెంట్స్ మోర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో "భారతీయ సేవ రత్న " అవార్డు అందుకున్నారు. యోగ మరియు ఆయుర్వేదం నేచురోపతి వైద్యంలో అందించిన సేవలకు గాను 'భారతీయ సేవా రత్న' అవార్డును అందుకున్నట్లు అవార్డు గ్రహీత గొట్ట హరి ప్రసాద్ తెలియజేశారు. ఆయుర్వేద వైద్యం, యోగ తరగతులను ఆన్లైన్ ద్వారా, ఆఫ్లైన్ ద్వారా శిక్షణను అందిస్తామని ఔత్సాహకులు యోగా శిక్షణ అర్థం తమను సంప్రదిస్తే సేవలందించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నట్టు హరి ప్రసాద్ తెలియజేశారు. యోగ భారతీయ సంస్కృతిని, సాంప్రదాయాలకు ప్రతికని, మానసిక ప్రశాంతతతో పాటు శారీరక ఆరోగ్యాన్ని కూడా పెంపొందిస్తుందని అన్నారు.

## కళాశాల మైదాన అభివృద్ధి పనులు పరిశీలించిన కృష్ణ చైతన్య



**నరసన్నపేట, మార్చి 17, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం అభివృద్ధి పనులను ఆదివారం ఉదయం రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్, నరసన్నపేట నియోజకవర్గం యువనాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య పరిశీలించారు. సుమారు రూ 10 లక్షల నిధులతో నాలుగు రోజులు నుండి పనులు చురుగ్గా జరుగుతున్నాయి. గతంలో చిన్నపాటి వర్షానికి చెరువుని తలపించేలా ఉండడంతో, క్రీడాకారులను ఇబ్బంది పడేవారు. క్రీడాకారులు ఈ విషయాన్ని యువ నాయకులు డాక్టర్ ధర్మాన్ని కృష్ణ చైతన్య దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి కాలేజీ గ్రౌండ్ అభివృద్ధికి అడుగులు ముందుకు వేసి ,మేజర్ పంచాయతీ సర్పంచ్ బురెల్ల శంకర్ ఆధ్వర్యంలో పనులు చేపడుతున్నారు. ఆదివారం ఉదయం కళాశాల గ్రౌండ్ లో జరుగుతున్న పనులను పరిశీలించారు. గ్రౌండ్ క్రీడలకు మరింత అనువుగా ఉండేందుకు కొన్ని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పొట్నూరు సాయిప్రసాద్, ఎంపీటీసీ నాగవంశం శ్రీనివాసరావు డేవిడ్, పెద్దిరెడ్ల రాము, తంగుడు ఉపేంద్ర, తంగుడు శాంతారావు, ఉన్న రంగనాథ్, ఈగల వేణుగోపాలరావు, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఏపీఎస్ స్మారకోపన్యాసం జయప్రదం చేయండి




**శ్రీకాకుళం, మార్చి 17, మేజర్‌న్యూస్:** స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు లండ బాబురావు అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం జరిగినది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి ఎస్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ యుటిఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామి 24వ వర్ధంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ ఆడిటోరియంలో ఈనెల 24వ తేదీన లివిద్యారంగం లౌకిక భావజాలంలి అనే అంశంపై పూర్వ పిడిఎఫ్ ఎమ్మెల్సీ వి బాలసుబ్రమణ్యం స్మారకోపన్యాసం చేస్తారని, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ కే.యస్ లక్ష్మణరావు, పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు కె ఎస్ ఎస్ ప్రసాద్, పూర్వ ప్రధాన కార్యదర్శి పి బాబు రెడ్డి తదితరులు పాల్గొంటారని, ఉపాధ్యాయులు ,విద్యా రంగ శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కౌన్సిలింగ్ విధానానికి తూట్లు పొడిచే సిఫార్సు బదిలీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు .జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామమూర్తి మాట్లాడుతూ ఓట్ ఫర్ ఓ పి ఎస్ కార్యాచరణలో భాగంగా రౌండ్ టేబుల్ సమావేశాలను బైక్ ర్యాలీలను చర్చా వేదికలను జరిపి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే అంశాన్ని రాజకీయ పార్టీలు వారి మేనిఫెస్టోలో పెట్టి అమలు చేసే వరకు ఒత్తిడి తీసుకురావాలని మండల శాఖలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు కే వైకుంఠరావు, జిల్లా సహాధ్యక్షులు కే దాలయ్య, బి. ధనలక్ష్మి జిల్లా కార్యదర్శులు హెచ్ అన్నాజీరావు, బి శంకర్రావు, టివి టి భాస్కరరావు, జి సురేష్, జి మాధవరావు, జి శారద, పి మురళీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ దమయంతి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పి ఉమా భాస్కర్ ,ఎస్ జయరాం, రాష్ట్ర కౌన్సిలర్ పి అప్పారావు, వివిధ మండల శాఖల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## పడవ బోల్తా పడి మత్స్యకారుడు మృతి



పాయకరావుపేట, మార్చి 17, మేజర్‌న్యూస్: పాయకరావుపేట మండలం రాజానగరం గ్రామంలో సముద్రంలో వేటకు వెళ్లిన పడవ బోల్తా పడి మత్స్యకారుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం గరికిన కొత్త బాబు మరియు ఆయన కుమారుడు గరికిన తాతాజీ, రామదాసు తెల్లవారుజామున సముద్రంలో వేటకు వెళ్ళగా ఉధృతంగా అలలు రావడంతో పడవ బోల్తా పడి ముగ్గురు సముద్రంలో పడిపోయినట్టు తెలిపారు.గరికిన తాతాజీ మరో మత్స్యకారుడు రామదాసు సురక్షితంగా ప్రాణాలతో బయటపడి కొన ఊపిరితో ఉన్న గరికిన కొత్త బాబును రక్షించి ఒడ్డుకు తీసుకొచ్చారు. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకెళ్తుండగా గరికిన కొత్త బాబు మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పాయకరావుపేట ఎస్.ఐ జోగారావు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో

# తెదేపాలో చేరికలు



గంట్యాడ, మార్చి 17, మేజర్‌న్యూస్: బొండపల్లి మండలం మరువాడ కొత్తవలస గ్రామ సర్పంచ్ కర్రోతు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ దాసరి శంకరరావు, మాజీ సర్పంచ్ దాసరి శ్రీను ,మాజీ సర్పంచ్ దాసరి బంగారు నాయుడు, మాజీ ఉప సర్పంచ్ మజ్జి అప్పారావు ,వార్డ్ మెంబర్లు కంది రాము, కోరాడ వైకుంఠరావు, దాసరి అనసూయ గారు , పాండ్రంగి నాగేశ్వరరావు, కర్రోతు అప్పలరాజు, కర్రోతు కృష్ణ,మజ్జి అప్పల నాయుడు వీరితో పాటు 150 కుటుంబాల వారు ఆదివారం నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన భాజపా ఉమ్మడి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ సమక్షం లో గంట్యాడ గ్రామంలో స్వర్గీయ శ్రీ కొండపల్లి పైడితల్లి నాయుడు గారి స్వగృహంలో వైకాపా నుండి తెలుగుదేశం పార్టీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారిని పార్టీ కండువ కప్పి సాధనంగా ఆహ్వానించడం జరిగింది.

## ప్రజాగళం సభకు తరలి వెళ్లిన టిడిపి శ్రేణులు




పాయకరావుపేట, మార్చి 17, మేజర్‌న్యూస్: చిలకలూరిపేటలో జరుగుతున్న ప్రజాగళం భారీ బహిరంగ సభకు టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆధ్వర్యంలో పాయకరావుపేట నుంచి టిడిపి శ్రేణులు భారీగా తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను,గొర్రెల రాజబాబు, మజ్జూరి నారాయణరావు, యాళ్ళ వరహాల బాబు,వల్లా విలియం కేరీ,మల్లపురెడ్డి రమాకుమారి, బొంది కాశీ విశ్వనాథం,చింతకాయల రాంబాబు, గొల్లపల్లి నాగు, దువ్వు శ్రీనివాస్, గుల్లా నాగరాజు, వేములపూడి అప్పారావు,ముంజులూరి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## సత్య కళాశాలకు చెన్నై వారి ప్రశంసా పత్రం




విజయనగరం టౌన్, మార్చి 17, మేజర్‌న్యూస్: స్థానిక తోట పాలెం లో గల సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో తేదీ 17-3-2024 న ధాత్రీ బ్లడ్ స్టెమ్ సెల్ డోనర్స్ రిజిష్ట్రీ వారు ప్రశంసా పత్రం ను అందజేశారు. 2022 వ సంవత్సరం లో సలైవ సాంపుల్స్ 800 మంది సత్య కళాశాల విద్యార్థుల దగ్గరనుంచి విజయదుర్గా ఫౌండేషన్ వారు ధాత్రీ బ్లడ్ స్టెమ్ సెల్ డోనర్స్ రిజిష్ట్రీ సంయుక్త ఆధ్వర్యంలో సేకరించారు. ఈ శాంపిల్స్ పరీక్ష చేయగా ఇద్దరు విద్యార్థుల శాంపిల్స్ మ్యాచ్ అయ్యాయి. ఈ విద్యార్థులు ఎప్పుడయినా అవసరం ఏర్పడితే క్యాన్సర్ పేషెంట్ లకు, మేజర్ తలసేమియా పేషెంట్ లకు, అప్లాస్టిక్ అ నీమియా వాళ్ళు కు తమ యొక్క హ్యూమన్ లోకోసైట్ యాంటీ జెన్ మ్యాచ్ అయితే ఎక్కడ ఆ పేషెంట్ వున్న ఈ దాత ను వాళ్ళే ఖర్చులు పెట్టుకొని మరీ తీసుకెళ్లి రోగిని బ్రతికించుకుంటారు. తరువాత దాత కి సన్మానం కూడా చేస్తారు. ఇలా ఒకరిని బ్రతికించాము అనే తృప్తి దాత కు వుంటుంది. ఇలాంటి సంస్థ ద్వారా మా విద్యార్థుల నుంచి సేకరించిన స్వాబ్ మ్యాచ్ అయ్యి మరొకరికి ప్రాణదానం అవుతోంది అంటే చాలా హర్షిం చ దగ్గ విషయం అని కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు గారు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి కి విజయదుర్గా ఫౌండేషన్ అధినేత కుమారి. చంద్రిక ధాత్రీ బ్లడ్ స్టెమ్ సెల్ డోనర్స్ రిజిష్ట్రీ, చెన్నై వారు ఇచ్చిన ప్రశంసా పత్రం ను అందజేశారు.

# 22న రావుపల్లిలో ఉచిత మెగా వైద్యశిబిరము

### - హాజరకానున్న ప్రముఖకార్డి యాలజిస్ట్ డాక్టర్ గుల్ల సూర్య ప్రకాష్
### - ప్రముఖ వైద్యులు డాక్టర్ ద్వారపురెడ్డి రామ్మోహనరావు

గరుగుబిల్లి, మార్చి 17, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రావుపల్లి గ్రామములోని మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో ఈనెల 22వ తేదీన ఉచిత మెగా వైద్య శిబిరమును నిర్వ హిస్తున్నారు. గ్రామములోని పెద్దవీదిలో ఈనెల 22వతేదీ నుండి జరగనున్న శ్రీ సీతారామ మందిర పున: ప్రతిష్ఠ మహోత్సవముల సందర్భముగా ఉచిత మెగా వైద్య శిబిరము నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపా రు. ఈవైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ ద్వారపురెడ్డి రామ్మోహ నరావు తో పాటు, రావుపల్లి గ్రామానికి చెందిన ప్రస్తుతం హైదరాబాద్ కేర్ హాస్పిటల్ ప్రముఖ కార్డియాలజిస్ట్ అయిన డాక్టర్ గుల్ల సూర్య ప్రకాష్, బొబ్బిలి ఏరియా హాస్పిటల్ సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ గుల్ల రామ్ నరేష్ లు హాజరు కానున్నారు. అదే విధంగా ఏరియా హాస్పిటల్ పి పి యూనిట్ గైనకాల జిస్ట్ డాక్టర్ జి సంతోషికుమారి, భువనేశ్వ ర్ ఎయిమ్స్ పీడి యాట్రిక్ ప్రొఫెసర్ డాక్టర్ గుల్ల కృష్ణ మోహన్, ఎయి మ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తనూజ శ్రీసాహూ, పార్వతీపురం మన్యం జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తెర్లి జగన్మోహనరావు, విశాఖ పట్నం కేజిహెచ్ హాస్పటల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ కె శివద యాల్, డాక్టర్ ఆర్ కిరణ్ మహేష్ లు, హాజరు కానున్నారని పేర్కొ న్నారు. పార్వతీపురం మ న్యం జిల్లా నుంచి వైద్యులు డాక్టర్ పి బి పి ఆర్ నాయుడు, (నాని డాక్టర్ ) గొల్లు శ్రావణ కుమార్, డాక్టర్ జి స్నిగ్ధ, బొబ్బిలికి చెందిన వైద్యులు డాక్ట ర్ పి అఖిలాదేవి, డాక్టర్ పి జయరా మ్ , డాక్టర్ ఎం శ్రీకాంత్ , డాక్టర్ కె దిలీప్ కుమార్ లతో పాటు గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేం ద్రం వైద్యాధికారులు డాక్టర్ కె కె సాగర్ వర్మ, డాక్టర్ సంతోష్ కుమార్,లు ఈవై ద్య శిబిరం లో తనిఖీలు నిర్వహిం చ నున్నారు. డాక్టర్ గుల్ల జస్వంత్, డాక్టర్ గుంట్రెడ్డి హర్షవర్ధన్,



డాక్టర్ గుల్ల హరిత లు, పాల్గొని తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈసందర్భంగా ప్రముఖ కార్డియా లజిస్ట్ డాక్టర్ గుల్ల సూర్య ప్రకాష్ మాట్లాడుతూ ఇంతకు ముందు ఏదైనా అనారోగ్య కారణాలతో వైద్యం చేయిం చుకుంటే అందుకు సంబంధించిన పూర్వ వివరాలను మెగా వైద్య శిబిరముకు వచ్చే సమయంలో తీసుకు రావాలని కోరారు. పాత వివరాలు తీసుకు రావడం వల్ల తనిఖీలు నిర్వహించిన సమయంలో వివరాలన్ని చెప్పవలసిన అవసరం ఉండదని అదేవిధంగా సమయం కలిసి వస్తుందన్నారు. తమ స్వగ్రామంలో మెగా వైద్య శిబిరమును దాదాపు 23 మంది వైద్యులచే నిర్వ హించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈవైద్య శిబిరమును రావుపల్లి గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా నిష్ణా తులైన వైద్యులచే నిర్వహిస్తున్న ఈఉచిత మెగా వైద్య శిబిరమును ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని డాక్టర్ సూర్యప్రకాష్ పేర్కొన్నారు.

# గురుదేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 100 పడకల క్యాన్సర్ ఆసుపత్రికి భూమి పూజ

కొత్తవలస, మార్చి 17, మేజర్‌న్యూస్: మండలంలోని మంగళ పాలెం గ్రామంలో గల గురుదేవ చారిటబుల్ ట్ర స్ట్ వారి ఆధ్వర్యంలో. ఉప్పలపాటి ఫౌండేషన్ యుఎస్ఏ. వారి ఆర్థిక సహాయంతో ఆసుపత్రి ప్రాంగణంలో నూతనంగా నిర్మించబోయే వంద పడకల క్యాన్సర్ ఆసుపత్రికి గురుదేవా ట్రస్ట్ చైర్మన్ జగదీష్ బాబుతో కలిసి ఉప్పలపాటి రాజు ఆదివారం భూమి పూజ నిర్వహించారు. ముందుగా ట్రస్ట్ ఆవరణంలో డాక్టర్ జయశ్రీ విగ్రహాన్ని ఆవిష్కరించి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఉప్పలపాటి ఫౌండర్ రాజు మాట్లాడుతూ తన స్వగ్రామం అలమం ద అని గత 40 సంవత్సరాల క్రితం యూఎస్ఏ లో స్థిరపడి వైద్య వృత్తిలో ఉండి ఉప్పలపాటి ఫౌండేషన్ ఏర్పాటు చేశామని తద్వారా ఎంతో మందికి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఆయన సతీమణి జయశ్రీ క్యాన్సర్ తో బాధపడుతూ మరణించింది అని అప్పటినుండి క్యాన్సర్ వ్యాధితో ఎవరు మరణించకూడదు అనే ఉద్దేశంతో తన పుట్టిన గడ్డలో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మించేందుకు సలహాలు చేశామని.



అయితే గురుదేవా చారిటబుల్ ట్రస్ట్ సేవలను చూసి వారి ద్వారా ఈ ఆసుపత్రి నిర్మించేందుకు ట్రస్ట్ చైర్మన్ రాపర్తి జగదీష్ బాబుతో మాట్లాడి అనంతరం ఈ నిర్ణయానికి తీసుకున్నామని అన్నారు. రెండు కోట్ల యాభై లక్షల రూపాయలు చెక్కులను ట్రస్ట్ చైర్మన్ రాపర్తి జగదీష్ బాబుకు అందజేశారు. సుమారు రెండు కోట్ల యాభై లక్షల రూపాయల వ్యయంతో డాక్టర్ జయశ్రీ పేరిట నిర్మించబోయే ఈ క్యాన్సర్ ఆసుపత్రి డిసెంబర్ 25 వ తారీఖున తన ప్రారంభించి సేవకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలియజేశారు. ఈ ఆసుపత్రితో ఈ పరిసర ప్రాంతాల్లోని క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న రోగులకు ఈ ఆసుపత్రి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. అనంతరం జగదీష్ బాబు మాట్లాడుతూ మా ట్రస్ట్ ద్వారా గురుదేవ హాస్పిటల్ ను నిర్మించి సేవలు అందిస్తున్నామని. అయితే క్యాన్సర్ ఆస్పత్రి కూడా నా ఆధ్వర్యంలో సేవలందించడం ఎంతో ఆనందదాయకమని అన్నారు.

ఈ కార్యక్రమంలో లో 20 మంది దివ్యాంగులకు ఉచిత కృత్రిమ కాళ్ళు చేతులు, బ్లైండ్ స్టిక్స్, చెవిటి మిషన్ లు పోలియో కాలిపర్స్, 75 మందికి పైగా అందులకు బ్లైండ్ స్టిక్స్,పెన్సన్స్, ముసలి వాళ్ళ కి రేషన్ పంపిణీ 50 మంది చిన్న పిల్లలకు జాన్సన్ బేబీ కిట్స్, ఫీడింగ్ బాటిల్స్ ఇవ్వ డం జరిగింది. శ్రీ గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ హాస్పిటల్ సభ్యులు పాల్గొన్నారు.

## యాదవులను పరిగణలోకి తీసుకోకుండా టిక్కెట్లు కేటాయించడాని ఖండిస్తున్నాను

### ముద్దాడ మధు యాదవ్




**విజయనగరం టౌన్, మార్చి 17, మేజర్‌న్యూస్:** యాదవులను పరిగణలోకి తీసుకోకుండా టిక్కెట్లు కేటాయించడాన్ని ఖండిస్తున్నానని ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ముద్దాడ మధు యాదవ్ అన్నారు. ఆదివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో యాదవులకు అసెంబ్లీ సీట్లు ఇప్పటి వరకు టిడిపి 1, జనసేన 1, వైయస్సార్సీపి సున్న ప్రకటించాయన్నారు. ఉత్తరాంధ్ర అంతటా ప్రతి నియోజకవర్గంలో సుమారు 20 నుంచి 70 వేల (విజయనగరం నియోజకవర్గం) వరకు ఉన్న నియోజకవర్గాలలో కూడా యాదవులను పరిగణలోకి తీసుకోకుండా టిక్కెట్లు కేటాయించాయని తెలియజేసారు. త్వరలోనే బీసీల ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ విషయమే చర్చిస్తామన్నారు. విజయనగరం నియోజకవర్గ ప్రజలకు సేవ చేసేందుకు జనతా గ్యారేజ్, ముద్దాడ మధు యాదవ్ (24 అవర్స్ సర్వీస్) కార్యాలయాన్ని బాబా మెట్ట ,వుడ కాలనీ సాయిధనలక్ష్మి, అపార్ట్మెంట్ లో మంగళవారం ప్రారంభిస్తా నని తెలియజేశారు.

## జనసేన తీర్థం పుచ్చుకున్న వైసీపీ కుటుంబాలు



**పూసపాటిరేగ, మార్చి 17, మేజర్‌న్యూస్:** మండలంలోని కుమిలి పంచాయతీకి చెందిన పలు కుటుంబాలకు చెందిన యువత వైసీపీని వీడి జనసేన పార్టీలో ఆదివారం చేరారు. భోగాపురం మండలం ముంజేరులో జనసేన పార్టీ మండల కన్వీనర్ జలపారి శివ ఆధ్వర్యంలో పార్టీ నాయకుడు లోకం ప్రసాద్ సమక్షంలో వీరంతా వైసీపీని వీడి జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ నాయకుడు లోకం ప్రసాదు సాదరంగా ఆహ్వానించి కండువాలను వేశారు. ఈ సందర్భంగా లోకం ప్రసాద్ మాట్లాడుతూ జనసేన తెదేపా అభ్యర్థిని లోకం మాధవి చేపట్టిన ప్రజాహిత కార్యక్రమాలతో పాటు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ఆకర్షించి యువత ముందుకు వచ్చి పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ జనసైనికులుగా శ్రమించి పార్టీ విజయానికి కృషి చేయాలని ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి దిశా నిర్దేశం చేశారు.

## ఎన్నికల షెడ్యూల్ విడుదలతో 'స్పందన' రద్దు

### -విజయనగరం జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం.దీపిక



**విజయనగరం క్రైమ్, మార్చి 17, మేజర్‌న్యూస్:** కేంద్ర ఎన్నికల కమీష న్ లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేయడంతో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రతీ సోమవారం నిర్వహించే "స్పందన" కార్యక్రమాన్ని సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు రద్దు చేస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం.దీపిక, ఐపిఎస్ గారు మార్చి 17న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించాలని జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం.దీపిక,

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### ఎంఈఓ నగిరెడ్డి నాగభూషణరావు వెల్లడి



**గరుగుబిల్లి, మార్చి 17, మేజర్‌న్యూస్:** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశామని మండల విద్యాశాఖ అధికారి నగిరెడ్డి నాగభూ షణరావు వెల్లడించారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో ఆది వారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. పబ్లిక్ పరీక్షలు గరుగుబిల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలతో పాటు, డాక్టర్ బి.ఆర్ అంబేద్క ర్ గురుకుల కళాశాల మరియు పాఠశాలలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు జరగ నున్నాయన్నారు. అదేవిధంగా రావివలస గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పబ్లిక్ పరీక్షలు జరుగుతాయ న్నారు. మొత్తం మూ డు పబ్లిక్ పరీక్ష కేంద్రాల్లో దాదాపు 620 మంది విద్యార్థులు పరీక్షలు కు హాజరవు తున్నారని ఎంఈఓ నాగభూషణరావు తెలిపారు. పరీక్షా కేం ద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ ను అమలు చేయడం జరిగిం దన్నారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద త్రాగునీటి సౌకర్యమును ఏర్పాటు చేయడంతో మెడికల్ సిబ్బందిని

## భక్తి శ్రద్ధలతో అనంత పద్మనాభస్వామి పెళ్లి రాట ఉత్సవం



**పద్మనాభం, మార్చి 17, మేజర్‌న్యూస్:** పద్మనాభం గ్రామంలో వేంచేసిన అనంత పద్మనాభస్వామి వార్షక కళ్యాణ ఉత్సవాలలో బాగంగా ఆదివారం ఆలయ ఇ.ఒ.ఎస్.నానాజీబాబు ఆధ్వర్యంలో పెళ్లి రాట ఉత్సవంను ఆలయ అర్చకులు, భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ నెల 20 నుండి 26 వరకు స్వామివారి కళ్యాణ ఉత్సవాలు జరగనున్న విషయం అందరికీ తెలిసినదే.అయితే పెళ్లిరట వేసిన తరువాత స్వామివారి పెళ్లి పనులను ఆలయ సిబ్బంది మొదలపెడతారు. అయితే ఆలయ అర్చక బృందం సితారామాంజనేయ స్వామి,పవనకుమార్ ల వేదమంత్రాలు, సన్నాయి మేళాలు, మంగళ వాయిద్యాలతో సుమూహర్తం ప్రకారం ఉదయం తొమ్మిదిన్నర గంటలకు స్వామివారి పెళ్లిరాటను వేసారు. ముందుగా మహిళలు సాంప్రదాయ బద్ధంగా జానపద పాటలతో పసుపును రోటిగుంటలలో వేసి రోకళ్లతో దంచారు. ఈ కార్యక్రమంలో నాయకులు పద్మనాభం, నారాయణరావు, ఎర్రినాయుడు, పైడిరాజు,సన్నిబాబు,రమణ, భక్తులు పాల్గొన్నారు.

### ప్రకృతి పద్ధతులతో సాగుచేసిన

## అరటికి వేసిన భారీ గెల



**గరుగుబిల్లి, మార్చి 17, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పలువురు పెరటి తోటల పెంప కంలో భాగంగా పలు రకాల కాయగూరల పంటలు తో పాటు, అరటి పెంపకం చేపడు తున్నారు. ఈ మేరకు మండల పరిధిలోని గిజబ గ్రామంలో మండల శివున్నాయుడు, మండల పార్వతిలు ప్రకృతి వ్యవసా య పద్ధతులతో ఇంటి పెరటిలో కాయగూరలు పెంపకంతో పాటు అరటి మొక్కలను వేశారు. ప్రస్తుతం అరటి చెట్టుకు భారీ అం`టిగెల వేసింది. ఈగెలకు దాదాపు 350 పైబడి అరటి కాయలు ఉన్నా యని జట్టు సిబ్బంది మరడాన గౌరీశంకర్రావు తెలిపారు. అరటి చెట్టుకు భారీ అరటి గెల వేయడముతో చెట్టు పడిపోకుండా ఉండేలా కర్రను కట్టడం

### అయినాడ గ్రామంలో అసెంబ్లీ ఎన్నికల

## ప్రచారానికి శ్రీకారం చుట్టిన అవంతి



**పద్మనాభం, మార్చి 17, మేజర్‌న్యూస్:** మండలంలో అయినాడ గ్రామంలో భీమిలి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి అవంతి శ్రీనివాసరావు ఆదివారం ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. పూర్వం నుండి వస్తున్న ఆనవాయితీ ప్రకారం మండలానికి ఈశాన్య దిశలో ఉన్న ఈ అయినాడ గ్రామంలో ఎన్నికల ప్రచారంను ఆయన ప్రారంభించారు. అయితే ముందుగా గ్రామ ప్రారంభంలో ఉన్న రాజేశ్వరి అమ్మవారి గుడిలో అవంతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మోటారు సైకిల్లుపై బారీ ర్యాలీ గ్రామ రచ్చబండ వరకు చేసారు. మండుటెండలో జీపుపై ఆయన ప్రజలకు చేతులు జోడించి నమస్కారం చేసి ఓట్లును అభ్యర్థించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రేవిడి గ్రామం నుండి అయినాడ గ్రామం వరకు ఉన్న రోడ్డు అభివృద్ధికి పదహారు కోట్లతో మూడు సంవత్సరాల క్రితం శంఖుస్థాపన చేసిన సంగతి తెలిసినదే. అయితే ఈ రోడ్డుకి సంబందించి టెండరను టీడీపీకి చెందిన ఒక వ్యక్తి దక్కించుకున్నారు. దీంతో వైసీపీకి చెడ్డపేరు వస్తుందని ఈ రోడ్డును అభివృద్ధి చేయకుండా వదిలేసారని ఆయన అన్నారు. రెండు నెలల తతువాత వైసీపీ ప్రభుత్వం వస్తుందని వెంటనే రోడ్డుపనులు మొదలుపెడతారని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాంబాబు,పార్టీ అధ్యక్షుడు లక్ష్మణరావు,సర్పంచ ఆరంజ్యోతి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గిరిబాబు,నాయకులు పాపారావు, శివ, రమేష్, సన్యాసినాయుడు,మరగడ అప్పారావు, యూత్ అధ్యక్షుడు బుగత సత్యనారాయణ, పాల్గొన్నారు.

## పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**జి.మాడుగుల, మార్చి 17, మేజర్‌న్యూస్:** పదవతరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యింది. మండలంలో నాలుగు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చెయ్యగా మొత్తం 541 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నరు. స్థానిక బాలికల పాఠశాల లో 135, బాలుర పాఠశాల 1 లో 144, గురుకుల పాఠశాలలో 166, ప్రభుత్వ పాటశాల లో 96 మంది చొప్పున విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు.పరీక్ష కేంద్రం సమీపంలో 144 సెక్షన్ అమలు లో ఉందనున్నట్టు అధికారులు తెలిపారు.

### కృష్ణాపురం గ్రామంలో 18 నుండి

## పరిదేశమ్మ అమ్మవారి ఉత్సవాలు



**పద్మనాభం, మార్చి 17, మేజర్‌న్యూస్:** మండలంలో కృష్ణాపురం గ్రామంలో కొలువు దీరిన పరిదేశమ్మ గ్రామదేవత అమ్మావారి ఉత్సవాలు ఈ నెల18 నుండి 20 వరకు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు సురాల చంటిబాబు ,అప్పలనాయుడు చెప్పారు. ఇప్పటికే ఈఉత్సవంకి సంబందించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వారు అన్నారు. అయితే 18 న అమ్మవారి తొలేళ్ల ఉత్సవం, 19న రాత్రి అనుపోత్సవం,20 న అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహిస్తారని వారు తెలిపారు. అలాగే బుర్రకథలుతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు వారు అన్నారు. అలాగే విద్యుత్ కాంతులతో ఇప్పటికే ఆలయం వెలుగొందుతుంది. ఉత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారని అన్నారు. సురాలవారి కుటుంబీకుల ఆధ్వర్యంలో ఈ ఉత్సవం జరుగుతుందని చెప్పారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పోరాడాలి

### - అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొడ్డు శ్రీనువాస్



**అనకాపల్లి, మార్చి 17, మేజర్‌న్యూస్:** వచ్చే సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పోరాడాలని అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొడ్డు శ్రీనువాస్ పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం విజయ రెసిడెన్సీలో జిల్లా కాంగ్రెస్ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతు స్టీల్ ప్లాంట్ ఆవరణలో జరిగిన రేవంత్ రెడ్డి బహిరంగ సభ ను విజయవంతం చేసిన కాంగ్రెస్ శ్రేణులకు అభినందనలు తెలియజేసారు. వచ్చే ఎన్నికలలో ఎమ్మెల్యే, ఎంపి పార్టీ టికెట్లు కేటాయించిన వారి విజయానికి కలసి పని చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు మీసాల సుబ్బన్న మాట్లాడుతు దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి జగతా శ్రీనువాస్ మాట్లాడుతు వచ్చే ఎన్నికలలో అధికార బిజెపి, వైసీపీ పార్టీలతో బాటు, టిడిపి, జనసేన పార్టీలను చిత్తుగ ఓడించాలని కోరారు. బిజెపి కి తొత్తులుగ ఉంటు రాష్ట్రానికి రావలసిన హక్కులను తాకట్టు పెట్టిన బాబు, జగన్, పవన్ లను ఓడించాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఐ.ఆర్.గంగాధ్, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు తనకాల అనంతరావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎంవీఅర్ రాహుల్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు మలపరెడ్డి కోటేశ్వరరావు, కాళ్ళ సత్యనారాయణ, అనకాపల్లి పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దాసరి సంతోష్, మండల కమిటీ అధ్యక్షుడు కట్టుమ్మురి న్ముక అప్పారావు, కశింకోట మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సనేడ గజ్జాలు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొంతు రమణ,ఎమ్.చక్రవర్తి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



**అనకాపల్లి, మార్చి 17, మేజర్‌న్యూస్:** ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు ప్రతేకం విభాగాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వాటికి సంబంధిచిన నోడల్ అధికారులు నిబద్ధతతో తమకు అప్పగించిన బాధ్యతలను నిర్వహించాలని ఆదేశించారు. ఆదివారం ఆయన కలెక్టరు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ పనులను పరిశీలించారు. ఎం.సి.సి., ఎం.సి.ఎం.సి., వీడియో వీవింగ్, వీడియో సర్వే లెన్స, మొదలైన టీమ్ ల వారు నిబద్ధతతో పనిచేయాలన్నారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాలలో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియను ఇక్కడి నుండే పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గాల నుండి వచ్చిన రిపోర్టులను ఇక్కడినుండే ఎన్నికల కమిషన్ కు పంపించడం జరుగుతుం దన్నారు. జిల్లాలో గల అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాల సమాచారం ఇక్కడ లభిస్తుందన్నారు. ఒటర్ల వివరాలు, పోలింగ్ కేంద్రాలు, ఓట్ల లెక్కింపు కేంద్రాలు, రూట్ మ్యాపులు మొదలైనన్ని అందుబాటులో వుంటాయన్నారు. ఈ కార్యక్రమంలోఅసెస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ్ రాజ్, కంట్రోల్ కమాండ్ రూమ్ నోడల్ అధికారి ప్రసాదరావు, ఎన్నికల ఖర్చు విభాగం నోడల్ అధికారి జి.సత్యనారాయణ, ఎంసిఎంసి నోడల్ అధికారి జి.వి.లక్ష్మి, డిపిఆర్వో డి.సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# నియమావళి ప్రకారం ఎన్నికల ప్రక్రియ

### -జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి



**అనకాపల్లి, మార్చి 17, మేజర్‌న్యూస్:** ఎన్నికల నియమావళి ననుసరించి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల పనులను చేపట్టాలని జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. ఆదివారం కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల అధికారులు నియమావలిలో సూచించిన నిబంధలననుసరించి ముందస్తు పనులు, నామినేషన్లు, పోలింగ్ అధికారులు, సిబ్బంది నియామకం మొదలైనవాటిని చేపట్టాలన్నారు. ఎన్నికల అనుబంధ కమిటీలు వారికి నిర్దేశించిన నియమావళిని తూ.చ. తప్పకుండా చర్యలు చేపట్టాలన్నారు. నియమావళి అమలులోనికి వచ్చినందున వెంటనే ప్రభుత్వ కార్యాలయాలు, ఆస్తులు, భవనాల లోపల బయట ఎటువంటి హోర్డింగులు వుండరాదని, రాజకీయ నాయకుల బొమ్మలు కనిపించరాదని, విగ్రహాలవిషయంలో తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ సంస్థల కార్యాలయాలు, భవనాలను కూడా పరిగణనలోనికి తీసుకోవాల న్నారు. ఎటువంటి బ్యానర్లు, పతాకాలు ఉండరాదన్నారు. అధికారులంద రూ తక్షణం చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎటువంటి ప్రారంభోత్స వాలు, శంకుస్థాపనలు జరుపరాదన్నారు. అంతకు ముందు విజయవాడ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల కమిషనర్ ఎం.కె.మీనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లకు, అధికారులకు ఎన్నికల సమయంలో చేపట్ట వలసిన పనులు, చేపట్ట కూడని పనులను గూర్చి తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టరు వివిధ ఎన్నికల విభాగాల నోడల్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ్ రాజ్, జిల్లా రెవెన్యూ అధికారి బి. దయానిధి, నర్సీపట్నం, అనకాపల్లి రెవెన్యూ డివిజనల్ అధికార్లు హెచ్.వి.జయరామ్, ఎ.చిన్నికృష్ణ, జిఎస్ డబ్ల్యుఎస్ మంజులవాణి, డిఆర్ డిఎ పిడి శచీదేవి, డిఎంఅండ్ హెచ్ వో డాక్టర్ ఏ.హేమంత్, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, డిసిఓ కిరణ కుమారి లీడ్ బ్యాంకు మేనేజరు సత్యనారాయణ, మత్స్యశాఖ డిడి ప్రసాద్, డిఎస్ఓ కె.వి.ఎల్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

### సార్వత్రిక ఎన్నికలు 2024 కోడ్

# అమలు కాలంలో స్పందన రద్దు

### -జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి

**అనకాపల్లి, మార్చి 17, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు 2024 కోడ్ అమలు అయినందున కోడ్ పూర్తయ్యేంతవరకు ప్రతి సోమవారం నిర్వహిం చే స్పందన కార్యక్రమం ఉండదని జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఈ విషయాన్ని గమనించి జిల్లాలోని ప్రజలు దరఖాస్తులు, ఫిర్యాదులతో కలెక్టర్ కార్యాలయానికి ఆయన కోరారు.

### అభివృద్ధి, సంక్షేమ

# కార్యక్రమాలను చూసి ఓటేయండి



**పూసపాటిరేగ, మార్చి 17, మేజర్‌న్యూస్:** కనీవిని ఎరుగన రీతిలో ఐదేళ్లలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి వైసీపీ అభ్యర్థిగా మరోసారి తనను ఆశీర్వదించా లంటూ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా నెల్లిమర్ల నియోజకవర్గంలోని పూసపాటిరేగ మండలంలో కనిమెల్ల గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని లాల్చనింగా ప్రారంభించారు. మొదటిసారి ఎన్నికల ప్రచారానికి కనిమెళ్ళ గ్రామానికి విచ్చేయడంతో నెల్లిమర్ల నియోజకవర్గం నలుమూలల నుంచి పలువురు నాయకులు బడ్డుకొండ అప్పలనాయుడుతో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఎమ్మెల్సీ సురేష్ బాబు తో పాటు ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు కూడా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించే ప్రయత్నం చేశారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే బడ్డుకొండకు భారీ ఎత్తున మహిళ లు హారతులు పట్టారు. భాజా భజంత్రీలు, మందు గుండు సామాగ్రితో బాణాసంచా పేల్చడంతో పాటు కోలాటాలతో ఎమ్మెల్యే బడ్డుకొండ ప్రచార కార్యక్రమం కోలాహాలంగా సాగింది. కనిమేల్లతోపాటు కామవరం, అల్లాడి పాలెం పంచాయితీలలో ఇంటింటి ప్రచారాన్ని ఎమ్మెల్యే చేస్తూ నియోజకవర్గంలో అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై స్పందిస్తున్న తనను మరోసారి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలంటూ ఎమ్మెల్యే బొడ్డుకొండ ఓటర్లను అభ్యర్థించారు.

# మెగా అక్రమ నిర్మాణం చేతివాటం చూపిస్తున్న వల్లి వరప్రసాద్



**మధురవాడ, మార్చి 17, మేజర్‌న్యూస్:** మధురవాడ ఆరో వార్డు 41 వ సచివాలయం పరిధిలో ఎన్టీఆర్ కాలనీ లో భారీ అక్రమ నిర్మాణం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది .దీనికి స్థానిక సచివాలయం టిపిఓ మరియు జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వరప్రసాద్ కొమ్ముకాస్తున్నట్లుగా సమాచారం. వివరాల్లోకి వెళితే సర్వే నెంబర్ 55/6 లో సుమారు 150 గజాల స్థల విస్తీర్ణంలో ఉన్న మూడు ప్లాట్ లలో పదడుగుల రోడ్లో వరుసగా మూడు అక్రమ అంతస్తుల భవనాలు అనుమతులకు విరుద్ధంగా జరుగుతుండడం వెలుగులోకి వచ్చింది. సుమారు కోటి రూపాయల విలువైన టిడిఆర్ లను ఎగ్గొట్టి స్థానిక జీవీఎంసీ అధికారుల అండదండలతో చాలా త్వరగా నిర్మాణాలను చేపడుతుండడం గమనించదగ్గ విషయం. ఇందులో స్థానిక నాయకులతో పాటు అధికారులకు కూడా భారీగా ముడుపులు అందినట్లు విశ్వసనీయ సమాచారం. అయిన వారికి ఆకుల్లోనూ కాని వారికి కంచాల్లోనూ అన్న తీరున సాగుతుంది వ్యవహారం.. లేనివాడు చిన్న షెడ్డు కట్టుకుంటే నేలమట్టం చేసేసే ఈ అధికారులు ఈ యంత్రాంగం ఇటువంటి బహులంతస్తులు జోలికి వెళ్లకుండా చోద్యం చూస్తున్నట్లు చూస్తూ ఉండటం పలు అనుమానాలకు దారితీస్తుంది. గతంలో ఒకసారి ఇటువంటి ఈ నిర్మాణానికి జీవీఎంసీ వారు వచ్చి తూతూ మంత్రంగా ఒక చిన్న కన్నం పెట్టి కూల్చేసాం అని రిపోర్టులు రాసుకుంటూ వెళ్లిపోయారు. ఇది జరిగిన కొద్ది రోజులకే మొత్తం నిర్మాణాన్ని పూర్తి చేస్తున్న స్పందించని అధికారుల తీరు చూసి ముక్కున వేలేసుకుంటున్నారు. ముడుపులు అందక ముందు వచ్చి స్లాబ్ కు కన్నం పెట్టి ముడుపులు అందిన తరువాత అదే కట్టడానికి అదే నిర్మాణానికి మూల స్తంభాలై నిలవడం అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కింది స్థాయి అధికారులు తీరుపై ఉన్నత స్థాయి అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టి ఇటువంటి లంచగొండి వ్యవహారాలపై ఉక్కు పాదం మోపాలని పలు ప్రజాసంఘాలు కోరుకుంటున్నాయి.

గ్రూప్ -1 పరీక్షలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

# మనజీర్ జీలాని సమూన్



శ్రీకాకుళం, మార్చి 17, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహిస్తున్న గ్రూప్ -1 పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జీలాని సమూన్ స్థానిక శ్రీ చైతన్య స్కూల్ ఆదివారం జరుగుతున్న పరీక్ష అమలును ఆకస్మిక తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్షలు వ్రాసే అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చూడాలని అధికారులకు సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.

# నేడే పదవ తరగతి పరీక్షలు



అనందపురం, మార్చి 17, మేజర్‌న్యూస్: నేడు జరగనున్న10 వ తరగతి పరీక్షలకు అన్ని సిద్ధం చేశామని విద్యార్థులు ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా పరీక్షలు రాయాలని పరీక్షా కేంద్రానికి అరగంట ముందు రావాలనిఈ విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధవహించాలి అలాగే పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, విద్యార్థులకు మాస్కాపింకు తోవ లేకుండా జంబ్లింగ్ పద్ధతిలో విద్యార్థులు నెంబర్లు ఉంటాయని సమయపాలను పాటిస్తూ అని ప్రశ్నలకు సేవలు రాసి శత శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని ఆనందపురం మండలం ఎంఈఓ పద్మావతి తెలిపారు.

# నాటు తుపాకుల అప్పగింత



దుంబ్రిగుడ, మార్చి 17, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మండలంలో జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా ఆదేశాల మేరకు ఇద్దరు గిరిజనుల వద్దనున్న నాటు తుపాకులను ఆదివారం స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు.. మండలం లోని కండ్రుం పంచాయతీ ఉజ్జంగి, గోంగుడ గ్రామాలకు చెందిన దుక్కు సొన్ను స్వచ్ఛందంగా స్టేషన్లో వచ్చి నాటు తుపాకులను అప్పగించారన్నారు. అనాధికారికంగా ఎవరైన నాటు తుపాకులు కలిగి ఉంటే పోలీసులకు అప్పగిస్తే చర్యలు తీసుకోబోమన్నారు. సమాచారంతో పట్టుబడితే చట్టపరంగా భారతీయ ఆయుధ చట్టం ప్రకారం పదేళ్ల జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

# గౌరవ డాక్టరేట్ పురస్కారం అందుకున్న పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్

ఎస్.రాయవరం, మార్చి 17, మేజర్‌న్యూస్: మండలంలోని సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ క్లినిక్ క్లస్టర్ పర్యవేక్షకులుగా విధులు నిర్వహిస్తున్న పివిఎన్ వీ ఎస్.ప్రసాద్ కు న్యూ ఢిల్లీ లో గల మ్యాజిక్ అండ్ ఆర్ట్స్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య రంగం నుండి ఎంపికైన ప్రసాద్కు గౌరవ డాక్టరేట్ పురస్కారం ప్రముఖుల చేతులు మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ తనకు ఈ అవార్డ్ రావటానికి కరోనా సమయంలో నేను చేసిన సేవలు, ముఖ్యంగా అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజలకు సులభరీతిలో అర్థమయ్యేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, అలాగే ప్రతి కార్యక్రమాలలో సర్వసిద్ధి మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ ఎస్ఎస్ వి శక్తి ప్రియ, డాక్టర్ ఎన్. వాసంతి, ఇంతకు ముందు విధులు నిర్వహించిన శ్రీరాంపురం పి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ లు డాక్టర్ పి. కావ్య, డాక్టర్ వై. తులసి నవీన అలాగే ఆరోగ్య విస్తరణ అధికారులు టి నాగేశ్వరరావు,ఆర్.కె.బాలాజీ సింగ్ ఇతర సూపర్ వైజర్లు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల సహాయ సహకారాలు, ముఖ్యంగా స్వైన్ ఫ్లూ, కోవిడ్, డెంగీ, చికెన్ గున్యా, మలేరియా, ఫైలేరియా, టి.బి, సుగర్, బి.పి, అనిమియా, పోషకాహార ప్రాముఖ్యతపై, సీజనల్ వ్యాధులు పట్ల మేము నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో మీడియా ద్వారా మిత్రులు ఎంతో సహకారం



అందించామన్నారు. ఇకముందు కూడా అలానే మీ సహకారాలు ఎల్లప్పుడూ ఇలానే వుండాలని ప్రజలు ఆచరించే ఆహారపు అలవాట్లు, అనారోగ్యం బారిన పడకుండా ఎటువంటి ముందు జగత్తలు తీసుకోవాలో మీ ద్వారా ప్రజలకు చేరుక కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా మలేరియా అధికారి కె.వరహాలు దొర, జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి సి.జె.ఎం.ఆర్.పి. నాయుడు ఇతర అధికారులు శు భాకాంక్షలు తెలిపారు

## గుమ్మల్లపాడు విద్యార్థినికి

# గేట్‌లో 171వ ర్యాంక్



రావికమతం, మార్చి 17, మేజర్‌న్యూస్: మండలంలో గుమ్మలపాడు కు చెందిన కాళింగా సంధ్య ఆల్ ఇండియా స్థాయిలో 171 వ ర్యాంక్ సాధించింది. ఈ ప్రాంతానికి చెందిన విద్యార్థిని గేట్లో ఉత్తమ ర్యాంకు సాధించడం ఇదే ప్రథమం. విద్యార్థిని తల్లిదండ్రులు, గ్రామస్థులు , సహచర విద్యార్థులు, అభినందనలు తెలిపారు. సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన సంధ్య పసిప్రాయం నుంచి విద్యపై మక్కువ చూపడాన్ని గ్రహించిన తల్లిదండ్రులు ఆమె అభీష్టానికి అనుగుణంగా వ్యవహరించారు. ఐదో తరగతి వరకు గుమ్మాలపాడు లో చదివిన ఆమె ప్రాథమిక స్థాయి చినపాచిల హైస్కూల్లో పూర్తి చేసింది. పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో ఒంగోలు త్రిబుల్ ఐటీ కి ఎంపికయింది. మెకానికల్ ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేషన్ కూడా పూర్తి చేసింది. అక్కడి ఉపాధ్యాయులు ప్రోత్సాహంతో గెట్ ప్రవేశ పరీక్షల్లో పాల్గొంది. మొదటి ప్రయత్నంలోనే ప్రొడక్షన్ ఇంజనీరింగ్ విభాగంలో ఇండియా స్థాయిలో 171 వ ర్యాంకు సాధించింది. ప్రస్తుతం రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న ఆమె అన్ని విధాల అనుకూలమైన ఐఐటీలో సీటు వచ్చిన ఎడల పీజీ చేస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎల్లమ్మ తల్లి జాతరకు వివిధ జిల్లా స్థాయి పోటీలు

మెంటాడ, మార్చి 17, మేజర్‌న్యూస్: మెంటాడ మండలం గుర్ల తమ్మి రాజుపేట లోఈనెల 21వతేదీన శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ తల్లి జాతర జరుగుతున్న సందర్భంగా మండల స్థాయి పురుషుల వాలీబాల్ ,జిల్లా స్థాయి మహిళల కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు గుర్ల తమ్మి రాజుపేట అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు చొక్కాకు సన్యాసిరాయుడు కొండమ్మ దంపతులు తెలియజేశారు. ఈ పోటీలకు సమన్వయకర్తగా డాక్టర్ పొట్నూరు శ్రీరాములు వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన ఉదయం 9.00 గంటల నుండి మెంటాడ మండల స్థాయి పురుషుల వాలీబాల్ పోటీలు, ప్రథమ తృతీయ తృతీయ స్థానాల్లో గెలుపొందిన వారికి 6,000, 4,000, 2,000, నగదు బహుమతి తో పాటు షీల్డ్స్ కూడా బహుకరించడం జరుగుతుందని,ఈనెల 21వ తేదీన సాయంత్రం 3.00 గంటల నుండి రాత్రి10.00 గంటల వరకు జిల్లాస్థాయి మహిళల కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు గెలుపొందిన క్రీడా కారినులకు 10,000 ,6,000, 4,000, 2,000, నగదు బహుమతులతో పాటు మెమెంటోలు బహుకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ పోటీలలో పాల్గొన దలచిన వాలీబాల్ కబడ్డీ క్రీడాకారులు ఈనెల 19వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపల పేర్లు నమోదు చేసుకోవాలని శ్రీరాములు



తెలిపారు. వాలీబాల్ క్రీ డాకారులు తప్పనిసరిగా ఆధార్ కార్డుతో హాజరుకావాలని, మెంటాడ మండలానికి చెందిన క్రీడాకారులు మాత్రమే ఈ వాలీబాల్ టోర్నమెంట్లో పాల్గొనుటకు అర్హులని తెలిపారు. పాల్గొనే క్రీడాకారులకు భోజన సదుపాయం ఉంటుంది అని ఆయన అన్నారు.ఈ జాతరకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు కళారూపాలు ఏర్పాటు చేయడం జరిగింది.ఎల్లమ్మతల్లి జాతరలో భక్తులు పాల్గొని తల్లి దీవెనలు తీసుకుని తరించవలసిందిగా కమిటీ సభ్యులు కోరుతున్నారు.

# నేటి నుంచి పదో తరగతి పరీక్షలు

భీమిలి, మార్చి 17, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు నేటి నుంచి అనగా 18-03-2024 నుంచి 30-03-2024 జరుగుతాయని భీమిలి మండల విద్యాశాఖధికారి తెలియజేసారు. భీమిలి మండలం లో 13 సెంటర్స్ ఏర్పాటు చేశారు అని అందులో 10 గవర్నమెంట్ స్కూల్స్ మరియు 3 ప్రైవేట్ స్కూల్స్ లో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలియజేసారు. రెగ్యులర్ విద్యార్థుల తో పాటు గా ఓపెన్ టెన్త్ పరీక్షలు కూడా 18-3-2024 నుంచి 30-3-2024 వరకు నిర్వహిస్తున్నట్లు తెలియజేసారు.పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు పరీక్ష కు 15 నిముషాలు ముందు గా ఎగ్జామ్స్ సెంటర్ చేరుకోవాలని చూచించారు. హాల్ టికెట్స్ మరియు బాల్ పెన్స్ తెచ్చుకోవాలని తెలియపరుస్తూ విద్యార్థులకు అల్ ది బెస్ట్ తెలియజేసారు.

# బొలెరో వాహనం బోల్తా పడిన ఘటనలో ఒకరు మృతి

పెదబయలు, మర్చ్ 17, మేజర్‌న్యూస్: మండలంలోని అరలకోట పంచాయతీ కేంద్రంలో గల చెరు వీధి గ్రామ సమీపంలో చెరువు వద్దతెల్లవారుజామున రెండు గంటల సమయంలో బొలెరో వాహనం బోల్తా పడిన ఘటనలో ఒకరు మృతి ఈ సంఘటన సంబంధించిన వివరాలు ఇలా. ముంచంగి పుట్ మండలం బర డా పంచాయతీ బో డ్డా పుట్టు గ్రామంనుంచి విశాఖపట్నంలో కాంగ్రెస్ పార్టీ సమావేశానికి హాజరై తిరుగు ప్రయాణంలో వస్తుండగా అరడకోట పంచాయితీసమీపంలో గల చె రు వీధి గ్రామ సమీప వద్ద బొలెరో వాహనం అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో వంతల లవకుశ 51 మృతి చెందారు. ఈ ఘటనపై పెదబయ లు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మనోజ్ కుమార్ తెలిపారు.

# గిరిజన ప్రాంతాల్లో ఎమ్మెల్యే శంబంగి పర్యటన

## గిరిప్రజలకు వైసీపీ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది -ఎమ్మెల్యే శంబంగి

**రామభద్రపురం, మార్చి 17, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందారని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు తెలియజేసారు.ఆదివారం సాయంత్రం రామబద్రపురం మండలంలోని రావివలస పంచాయితీ పరిధిలో గల ములచేలగం,కొండకెంగువ పంచాయతీ పరిధిలో గల జీలుగువలస గ్రామాల్లో ఆయన పర్యటించారు.అనంతరం గ్రామ ప్రజలతో మమేకం అయ్యి ప్రజాసమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ప్రజలు తమకు రోడ్లు,తాగునీటి సౌకర్యం,కల్పించాలని ఎమ్మెల్యే శంబంగి కి విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం గిరిజన ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని దానికి నిదర్శనమే వైసిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు అని పేర్కొన్నారు.వైసీపీ ప్రభుత్వం మరల అధికారంలోకి రాగానే ప్రజలు అడిగిన రోడ్లు,తాగునీరు, మరియు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని హామీ



ఇచ్చారు.రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో గ్రామ ప్రజలు అంతా తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయా గ్రామ ప్రజలను కోరారు.బి ఈ కార్యక్రమంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, వైస్ ఎంపీపీ బెల్లాన ప్రసాద్, సర్పంచ్ సోముల కుమారి, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయలు, పిఏసీఎస్ అధ్యక్షుడు కిర్ల శేఖర్, వైసీపీ నాయకులు, మరడ అప్పారావు, బేవర ప్రసాద్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# వంగర జిల్లాపరిషత్ హైస్కూల్ విద్యార్థులకు ప్లాంకులు పెన్నులు పంపిణీ



**వంగర, మార్చి 17, మేజర్‌న్యూస్:** వంగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల10 తరగతి విద్యార్థులకు ప్లాంకులు,పెన్నులు పంపిణీ చేశారు. ఆదివారం నాడు వంగర గ్రామానికి చెందిన బూరి సత్యంనాయుడు లక్ష్మీ దంపతులు, వారి కుమారుడు సురేష్ కుమార్ ( సాఫ్ట్వేర్ ఇంజనీర్, ఖత్ర) ారాపు త్రినాథ్ లు టెన్త్ క్లాస్ పబ్లిక్ పరీక్షలు నేడు సోమవారం నాడు వ్రాయనున్న విద్యార్థులందరికీ వీటిని అందజేశారు.విద్యార్థినీ,విద్యార్థులు అందర్నీ ఆశీర్వదించి వాటిని అందజేశారు. విద్యార్థులు అందరూ పరీక్షలు బాగా వ్రాసి పాఠశాలకు, మండలానికి, తల్లి తండ్రులకు మంచిపేరు తీసుకురావాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆ పాటశాల ప్రధానోపాధ్యాయురాలు ముద్దాడ రమణమ్మ మాట్లాడుతూ పిల్లలు అందరూ మంచి మార్కులతో పాస్ అయ్యి జీవితం లో స్థిరపడి ఈ స్ఫూర్తి తో మీరు కూడా పదిమంది కి ఉపయోగ పడాలని వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు రమణమ్మ, ఉపాధ్యాయులు, బూరి సత్యం నాయుడు, లక్ష్మీ దంపతులు, విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అమ్మవారి జాతర ప్రారంభం

## - మొక్కులు తీర్చుకున్న భక్తులు
## - అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు

**చీపురుపల్లి, మార్చి 17, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర కల్పవల్లి, చీపురుపల్లి గ్రామ దేవత శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఇందుకు సంబంధించి అధికారులు, ఆలయ కమిటీ ఛైర్మన్ ఇప్పిలి గోవింద, సభ్యులు ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రాంగణంతో పాటు చీపురుపల్లి పట్టణ పరిధిలో ఏర్పాటు చేసిన విద్యుత్ కాంతులు అందరినీ ఆకర్షిస్తున్నాయి. ఒరిస్సా ప్రాంతాల నుంచే కాకుండా ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకోనున్నారు. ఆదివారం తెల్లవారు జామున నుంచే అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించేందుకు భక్తులు క్యూ లైన్లలో బారులు తీరారు. మూడు రోజుల పాటు జరిగే అమ్మవారి జాతర మహోత్సవంలో అమ్మవారికి ఆలయ అర్చకులు ఆరవిల్లి శ్రీనివాసరావు, రవిశర్మ సయుక్తంగా ఆదివారం పూజలు నిర్వహించారు. తెల్లవారు జామున ఐదు గంటలకు సంప్రదాయ నేత్రోత్సవం, ఏడు గంటలకు జంగిల్లతో పాలధార ఉత్సవం, మధ్యాహ్నం మూడు నుంచి అమ్మవారి ఘటాల ఊరేగింపు, ప్రభ సంబరాలు, శోభాయాత్ర



నిర్వహించారు. మొదటి రోజు అమ్మవారిని దర్శించుకున్న వారిలో జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, పార్లమెంటు సభ్యుడు బెల్లాన చంద్రశేఖర్, జెడ్పీటీసీ సభ్యురాలు వలిరెడ్డి శిరీష, వలిరెడ్డి శ్రీనివాస నాయుడు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ కమిటీ, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వైసీపీ నాయకులు ఇప్పి లి అనంతం, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు మీసాల వరహాల నాయుడు లు అమ్మవారిని దర్శించుకున్నారు.

# నేడు వంగరలో ఉచిత కంటి వైద్య శిబిరం



**వంగర, మార్చి 17, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం వంగర మాస్టర్ మైండ్స్ హైస్కూల్లో నేడు సోమవారం నాడు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని స్పందన స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు సాదెం వెంకటరమణ తెలిపారు. నవజీవన తిరుపతి వారి ఆర్థిక సహాయం తో, జిల్లా అందత్వ నివారణ సంస్థ విజయనగరం వారి సౌజన్యంతో విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారి వైద్యాధికారులచే ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు ఇవ్వడం జరుగు తుందని, అలాగే ఆపరేషన్లకు ఎంపిక కాబడిన వారిని శంకర్ ఫౌండేషన్ వెహికల్ ద్వారా తీసుకు వెళ్లడం జరుగుతుందని సాదెం వెంకటరమణ చె ప్పారు. ఆపరేషన్లకు ఎంపిక కాబడిన వారు, ఆధార్ కార్డు, బ్యాంకు ఎకౌం టు నెంబర్, ఆరోగ్యశ్రీ కార్డు తదితర వంటివి తీసుకొని రావాలని కోరారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా

**శ్రీకాకుళం, మార్చి 17, మేజర్‌న్యూస్:** సాధారణ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులైన కలెక్టర్లను ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం విజయవాడ రాష్ట్ర ఎన్నికల కార్యాలయం నుంచి ఎన్నికల నోటిఫికేషన్ తర్వాత తీసుకున్న చర్యల గురించి జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీనా మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన 24 గంటలలోగా ప్రభుత్వ ఆస్తులపై గల అన్ని రకాల వాల్ రైటింగులు, పోస్టర్లు, కటౌట్లు, హోర్డింగులు, బ్యానర్లు, జెండాలు వంటివన్నీ ఇప్పటికే తొలగించి ఉండాలని, ఆలాగే అలాగే వివిధ పబ్లిక్ ఆస్తులైన బహిరంగ ప్రదేశాలు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, రైల్వే, రోడ్డు వంతెనలు, ప్రభుత్వ బస్సులు, విద్యుత్ స్థంభాలు, మున్సిపల్ సమావేశ ప్రదేశాల్లోని అన్ని రకాల రాజకీయ పరమైన ప్రకటనలు, గోడపై రాతలు, పోస్టర్లు, కటౌట్లను వెంటనే తొలగించాలని ఆదేశించారు. సి-విజిల్ మానిటరింగ్, ఫిర్యాదుల సత్వర పరిష్కారం, వార్తాపత్రికల లోని ప్రధాన ఫిర్యాదులు, 24 గంటల్లో తీసుకున్న చర్యలు, ఫిర్యాదుల నిర్వహణ అప్లికేషన్, నివేదిక నిర్వహణ, వాటి స్థితి నివేదికలను ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. కోర్టు కేసులు ఏవైనా



ఉంటే నిర్లక్ష్యం చూపరాదని, వాలంటీర్లకు సంబంధించిన విధులపై ఒకట్రెండు రోజుల్లో స్పష్టత వస్తుందని వివరించారు. రోజువారీ నివేదికలైన బి8, బి9, బి10, బి11, ఎంసీసి 1-1, 1-2, ఎంసీసి నివేదికలు ఎప్పటికప్పుడు చేరవేయడానికి పటిష్ట యంత్రాంగం సిద్ధంగా ఉండాలని, ఎన్నికల విధుల్లో ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే పనిచేసేలా చూడాలని ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి ఈ వీడియో సమావేశానికి కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, జిల్లా రెవిన్యూ అధికారి ఎం. గణపతి రావు, సహాయ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, సబ్ కలెక్టర్ నూరుల్ అహ్మద్, ఆర్డీవోలు సిహెచ్.రంగయ్య, భరత్ నాయక్, పలువురు జిల్లా అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# అబ్దుల్ కలాం ట్రస్ట్ అధ్వర్యం లో పేదలకు నిత్యవసరాలు పంపిణీ



**లక్కవరపుకోట, మార్చి 17, మేజర్‌న్యూస్:** మండలం లోని రంగరా యపురం గ్రామ కేంద్రంగా పని చేస్తున్న అబ్దుల్ కలాం హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్ అధ్వర్యం లో ప్రతీ నెల సేవలో భాగంగా మార్చి నెల కు సంబంధించి వివిధ గ్రామాలలో పలువురు పేదలకు నిత్యావర సరుకులు అలాగే పలువురు రోగులకు ఆర్థిక సహాయం అందజేశారు ట్రస్ట్ అధ్యక్షులు ఈశ్వర రాఘవ అధ్వర్యం లో దాతలు అజ్ఞాత దాత పెద్దాయన కోసూరి తాతా రావు ఇతర సభ్యుల ఆర్థిక సహాయం తో ట్రస్ట్ సేవలు

# యువత తోనే సమాజ అభివృద్ధి సాధ్యం

**అక్కయ్యపాలెం, మార్చి 17, మేజర్‌న్యూస్:** యువత తోనే సమాజ అభివృద్ధి సాధ్యమని విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు అన్నారు. ఈమేరకు బాలయ్య శాస్త్రి లేఔట్ వద్దనున్న వైసిపి ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో ఆదివారం యువజన విభాగం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి యువతకు అందించిన ప్రోత్సాహాన్ని గుర్తు చేశారు. పేదరిక నిర్మూలన, కులమతాల వివక్షను పారద్రోలడం, ప్రతి ఒక్కరిలో సమానత్వం గుర్తించే ఒకే ఒక అస్త్రం విద్య అనే నమ్మకంతో విద్య వ్యవస్థలో సంచలనాత్మకమైన నిర్ణయాలు తీసుకున్న ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డిగారు విద్య వ్యవస్థలను పేద మధ్య తరగతి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన నాడే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు. ఆదిశగా విశాఖలో పరిశ్రమలు స్థాపనకై తీవ్ర స్థాయిలో కృషి చేశారని అన్నారు. తిరిగి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే యువతకు అధిక ప్రాధాన్యత కల్పిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్ రావు, కార్పొరేటర్లు ఆళ్ళ లీలావతి శ్రీనివాస్, పి. ఉషాశ్రీ, వి.ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, బర్కత్ అలీ, కె. వి యన్ శశికళ, వార్డు ఇంచార్జ్ పీలా వెంకటలక్ష్మి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఆళ్ళ శివగణేష్, యువజన విభాగం నాయకులు, ఏం. సునీల్, అంబటి శైలేష్, మువ్వల సంతోష్, బాణాలతరుణ్, సమ్మెట్ల వెంకటేష్, మరియు యువజన విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇఫ్తార్ విందులో పాల్గొన్న కంబాల జోగులు

**పాయకరావుపేట, మార్చ్ 17, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట ముస్లిం వీధిలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో రాజం సిట్టింగ్ ఎమ్మెల్యే మరియు పాయకరావుపేట వైసీపీ అభ్యర్థి కంబాల జోగులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ప్రచార కమిటీ విభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయి బాబా, పాయకరావుపేట ఉప సర్పంచ్ జగతా శ్రీను, వైకాపా మాజీ మండల అధ్యక్షుడు ధని శెట్టి బాబురావు, పట్టణ అధ్యక్షుడు ధనిశెట్టి బాబి, పిరాధి రాజు, కొప్పిశెట్టి రామ్మోహన్, ముస్లిం పెద్దలు ఎస్ కే సలీం, ఎండి షాహిద్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర భవిష్యత్తు జగన్మోహన్ రెడ్డి సర్వనాశనం చేశాడు

### - మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు ధ్వజం
### - 12వ వార్డులో 73 కుటుంబాలు తెలుగుదేశంలో చేరిక

**నర్సీపట్నం, మార్చి 17, మేజర్‌న్యూస్:** రాష్ట్రాన్ని, రాష్ట్ర భవిష్యత్తును ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సర్వనాశనం చేశాడని మాజీ మంత్రి , తెలుగుదేశం పోలీస్ బ్యూరో సభ్యుడు చింతకాయల అయ్యన్నపాత్రుడు విమర్శించారు. ఆదివారం సాయంత్రం మున్సిపాలిటీలోని 12వ వార్డులో జరిగిన శంఖారావం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 12వ వార్డుకు చెందిన 73 కుటుంబాలు వార్డుకు చెందిన వైసిపి నాయకుడు యాదగిరి దాసు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు కండువాలు వేసి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని 73 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చాక తనపై అనేక కేసులు పెట్టారని, అయినా ఏమీ చేయలేకపోయారన్నారు. మరో కొద్ది రోజుల్లో ఎన్నికలు వస్తున్నాయని, తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అధికారంలోకి రావడం ఖాయమని, అనంతరం వైసిపి నాయకులలో అనేకమంది జైలుకు పోవడం ఖాయం అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఇసుక,మద్యం, తదితర అన్నింటిలోనూ దోపిడీ తప్ప అభివృద్ధి చేసింది లేదన్నారు. 99 శాతం వాగ్దానాలు నెరవేర్చారని డబ్బా కొట్టుకుంటున్న ముఖ్యమంత్రి ప్రత్యేక హోదా తీసుకువచ్చావా? రైల్వే జోన్ తీసుకువచ్చావా? అని ప్రశ్నించారు. సిపిఎస్ రద్దు చేస్తానని 60 లక్షల మంది ఉద్యోగులను జగన్మోహన్ రెడ్డి మోసం చేశాడన్నారు. అన్ని రాష్ట్రాలకు రాజధాని ఉంటుందని, మన రాష్ట్రానికి రాజధాని ఏదని? రాజధాని లేని రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి పరిపాలిస్తున్నాడన్నారు. మద్యపానం రద్దు చేస్తానని మాట తప్పాడన్నారు. ప్రభుత్వ ఆస్తులన్నీ తాకట్టు పెట్టిన ఘనత ముఖ్యమంత్రికే చెందుతుందన్నారు. తన హయాంలో నర్సీపట్నంలో పాలిటెక్నిక్ కాలేజ్, 150పడకల ఆసుపత్రి, ప్రభుత్వ ఐటిఐ, గురుకుల పాఠశాల, డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, ఇంకా మరెన్నో కార్యక్రమాల ద్వారా నర్సీపట్నం ను అభివృద్ధి చేశానన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో పక్కా రోడ్లు నిర్మించామని, వైయస్సార్ ప్రభుత్వంలో రోబో సాండ్ తో రోడ్లు వేస్తున్నారన్నారు. రానున్నది తెలుగుదేశం జనసేన బిజెపి ప్రభుత్వమేనని , ప్రజలకు మాట ఇచ్చినట్లుగా సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామన్నారు. ఆడబిడ్డ నిధి, మహాశక్తి, తల్లికి వందనం, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, దీపం పథకం ద్వారా ఉచితంగా మూడు సిలిండర్లు అందజేసే కార్యక్రమాలు చేపడతామన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగం వచ్చేదాకా నాలుగు వేల రూపాయలు నిరుద్యోగ భృతి అందిస్తామన్నారు. అనంతరం యాదగిరి దాసు ఆధ్వర్యంలో అయ్యన్నపాత్రుడును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, నాయకులు గవిరెడ్డి రమణ, నేతల నాగేశ్వరరావు, రాజుల నాయుడు, జల్లూరి సుశీల, సిహెచ్ కళ్యాణ్, ఈ వరహాలమ్మ, రెడ్డి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



## రామభద్రపురంలో కేంద్ర బలగాలు ఫ్లాగ్ మార్చ్

**రామభద్రపురం, మార్చి 17, మేజర్‌న్యూస్:** రామభద్రపురం మండల కేంద్రంలో డి.ఎస్.పి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంకాలం ఎస్ఐ జ్ఞాన ప్రసాద్ పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు బ్లాక్ మార్చ్ నిర్వహించారు రానన్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని డీఎస్పీ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు గ్రామాల్లో సంఘవిద్ర దూరంగా ఉండాలని ఆయన సూచించారు ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఆయన అన్నారు ఎన్నికల్లో రాజకీయ పార్టీలు స్వేచ్ఛగా ఎన్నికలు జరిగేటట్టు సహకరించాలని ఆయన కోరారు కార్యక్రమంలో ఎస్సై జ్ఞాన ప్రసాద్ పోలీస్ పాల్గొన్నారు.

## పాతపట్నం వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రెడ్డి శాంతి



**పాతపట్నం, మార్చి 17, మేజర్‌న్యూస్:** 2024 వైఎస్సార్సీపీ పార్టీ పాతపట్నం నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మళ్ళీ రెడ్డి శాంతినే వైస్సార్సీపీ పార్టీ ప్రకటించిం ది. రాజకీయ నేపథ్యం కలిగిన కు టుంబం నుంచి వచ్చిన ఈమె 2014 లో వైఎస్సార్సీపీ పార్టీ తరుపున శ్రీకా కుళం పార్లమెంటు అభ్యర్థినిగా పోటీ చేశారు. 2019 ఎన్నికల్లో రెట్టింపు ఉత్సాహంతో పాతపట్నం నియోజక వర్గంలో సమీప ప్రత్యర్థి కలమట వెంకటరమణ పై విజయం సాధించారు. 2024 సాదారణ ఎన్నికల్లో మళ్ళీ పాతపట్నం వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆమె పేరును ప్రకటించారు.

### సీసీ కెమెరాల నిఘా
## నీడలో పదవ తరగతి పరీక్షలు

**అరకులోయ, మార్చి 17, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలంలో సీసీ కెమెరాల నిఘా నీడలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. ఈ సంవత్సరం పగడ్బందీ ఏర్పాట్ల మధ్య పదవ తరగతి పరీక్షలను అధికారులు నిర్వహిస్తున్నారు. పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడమే కాకుండా గట్టి పోలీసు బందోబస్తును సైతం ఏర్పాటు చేశారు. మాల్ ప్రాక్టీస్ జరగకుండా సంబంధిత ప్రభుత్వ ఉన్నతాధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవడంతోపాటు మాల్ ప్రాక్టీస్ ను ప్రోత్సహిస్తే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. దీంతో ఆయా పరీక్ష కేంద్రాలలో పక్కా ఏర్పాట్లు చేసి 144 సెక్షన్ ను విధించారు. పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు పరీక్షల నియమ నిబంధనలపై మండల విద్యాశాఖ అధికారులు, మండల గిరిజన సంక్షేమ శాఖ సహాయ అధికారి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అవగాహన కల్పించారు. దీంతో నిర్ణీత సమయంలో పరీక్ష కేంద్రాలకు హాజరయ్యేలా విద్యార్థినీ. విద్యార్థులు నిర్ణయం తీసుకున్నారు. అరకులోయ మండలంలోని ఏడు పరీక్ష కేంద్రాలలో 453 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఈనెల 18 నుంచి 30వ తేదీ వరకు జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు గాను కంఠబాంసుగుడ, రవ్వలగుడ, లోతేరు, బస్కీ ,అరకులోయ, గన్నెల, కొత్త బళ్ళుగుడ గిరిజన సంక్షేమ బాల బాలికల ఆశ్రమోన్నత పాఠశాలల భవనాల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. కంఠబాంసుగుడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమోన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 101 మంది విద్యార్థులు, రవ్వలగుడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమోన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 66 మంది విద్యార్థులు, లోతేరు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమోన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 24 మంది విద్యార్థులు, బస్కీ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమం ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 28 మంది విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయనున్నారని, అరకు లోయ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 106 మంది విద్యార్థులు, గన్నెల ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 37 మంది విద్యార్థులు, కొత్తబళుళగుడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 91 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్టు మండల గిరిజన సంక్షేమ శాఖ సహాయ అధికారి (ఏ టి డబ్ల్యూ ఓ) మల్లికార్జునరావు, మండల విద్యాశాఖ వన్ అండ్ టు అధికారులు మోహన్ రావు, భారతి రత్నం విలేకరులకు తెలిపారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలతో పాటు సార్వత్రిక టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షలు కూడ ఈనెల 18వ తేదీ సోమవారం నుంచి జరగనున్నట్టు తెలిసింది. ఈ పరీక్షల నిర్వహణకుగాను స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, స్థానిక గిరిజన సంక్షేమ శాఖ కేంద్రీకృత ఆశ్రమోన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పరీక్షా కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు.

17వ సూర్య
విజయనగరం

# నివేదికలు వేగంగా పంపాలి

- రిజిస్టర్లను పక్కాగా నిర్వహించాలి- జిల్లా కలెక్టర్
- కలెక్టరేట్ లో ప్రారంభమైన ఎన్నికల కంట్రోల్ రూమ్



**విజయనగరం బ్యూరో, మార్చి 17, మేజర్‌న్యూస్:** ఎన్నికల కంట్రోల్ రూం నుండి పంపవలసిన నివేదికలను ఎప్పటికప్పుడు వేగంగా పంపాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. ఆదివారం కంట్రోల్ రూమ్ ను కలెక్టర్ తనిఖీ చేశారు. కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన ఎలెక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా, సోషల్ మీడియా సెల్, 24/7 కాల్ సెంటర్, కంప్లైంటింగ్ మానిటరింగ్ సెల్, రిపోర్ట్ మనేజ్మెంట్ సిస్టం విభాగాలు ఎలా పని చేస్తున్నాయని వివరాలు అడిగారు. సోమవారం నుండి పూర్తి సిబ్బందితో పని చేయాలని, అందుకు తగ్గ కంప్యూటర్స్, టి వి లు, ఇతర అవసరాలన్నిటిని ఆదివారం సాయంత్రానికే సిద్ధం చేసుకోవాలని సూచించారు.

**పబ్లిక్ యాప్ సి విజిల్:**
మోడల్ కోడ్ ఉల్లంఘన పై మెయిల్స్ లో, సోషల్ మీడియా లో, ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియా లలో వచ్చే ఫిర్యాదులను సంబంధిత రిటర్నింగ్ అధికారులకు వెంటనే పంపాలని ఆదేశించారు. ఈ ఎన్నికలలో ఫిర్యాదుల కోసం ప్రజా యాప్ సి విజిల్ ద్వారా కూడా స్వీకరిస్తున్నామని, ఈ యాప్ కోసం ఆండ్రాయిడ్ ఫోన్ లో కెమెరా ఆప్షన్ ఉండాలని, ఫోటోలు, ఆడియో, వీడియో లను, మోడల్ కోడ్ ఉల్లంఘన లైవ్ రిపోర్టింగ్ ను ఈ యాప్ ద్వారా పంపవచ్చునాని తెలిపారు. ముందుగా రికార్డ్ చేసిన ఫోటో లు, వీడియో లు ఈ యాప్ లో అనుమతించబడవని స్పష్టం చేశారు. ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో క్షేత్ర స్థాయిలో విచారించి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఫిర్యాదు దారు వారి పేరు, ఫోన్ నెంబర్ రాయవచ్చు, లేకపోయినా ఫిర్యాదును స్వీకరించి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఫిర్యాదుల కోసం 24/7 పని చేసే 1950 టోల్ ఫ్రీ నెంబర్ పని చేస్తోందని తెలిపారు.

**ఫిర్యాదుల కోసం కంట్రోల్ రూమ్ లో ల్యాండ్ లైన్ నెంబర్లు:**
కంట్రోల్ రూమ్ ల్యాండ్ లైన్ 08922-797120, 08922-797124 నెంబర్లకు ఫోన్ చేసి మోడల్ కోడ్ ఉల్లంఘన పై ఫిర్యాదులు చేయవచ్చని,, ఎన్నికల సమాచారాన్ని పొందవచ్చన్నారు. కలెక్టర్ తో పాటు జె.సి కార్తీక్, డి.ఆర్.ఓ అనిత, సి పి ఓ బాలాజీ, జిల్లా పరిషత్ సి ఈ ఓ రాజ్ కుమార్, డి పి ఓ శ్రీధర్ రాజా, డిపిఆర్వో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా బొబ్బిలి ఎల్లమ్మ తల్లి

## శిర్లి పోతన్న మహోత్సవం



**బొబ్బిలి, మార్చి 17, మేజర్‌న్యూస్:** బొబ్బిలి చిక్కాలరెల్లివీది ప్రజల ఆరాధ్యదేవత ఎల్లమ్మతల్లి పోతన్నల శిర్లి మహోత్సవము గొల్లవీదిలో అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు మరియు ఆలయ సంరక్షకురాలు(గోనా మానస) కలిసి ఈ పండుగని ఘనంగా నిర్వహించారు. ప్రతియేటా ఆనవాయితీగా ఈ పండుగరోజు అమ్మవారికి సంరక్షకురాలు బోనం సమర్పించడం జరుగుతుంది. బొబ్బిలి పట్టణం మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్దయెత్తున అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. బొబ్బిలి యువరాజు శ్రీ ఆర్.వీ.ఎస్.కే.కే. రంగారావు(బేబీ నాయన) అమ్మవారిని దర్శించుకుని బోనం తలపై పెట్టుకున్నారు. అమ్మవారి భక్తులకు బేబీ నాయన మజ్జిగ, ప్రసాదం ఏర్పాటుచేశారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళి కట్టుదిట్టంగా అమలు



**విజయనగరం బ్యూరో, మార్చి 17, మేజర్‌న్యూస్:** ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చింది. కోడ్ ఉల్లంఘించకుండా జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు ఉపక్రమించింది. ప్రవర్తనా నియమావళి అమల్లో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న అనుమతి లేని రాజకీయ ప్రకటనలు, కటౌట్లను 24 గంటల్లోపు, ప్రైవేట్ స్థలాల్లో, బహిరంగ ప్రదేశాల్లో ఉన్న ప్రకటనలను 48 గంటలలోపు తొలగించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం సాయంత్రం లోగా ప్రభుత్వ కార్యాలయాల్లోని ప్రకటనలను తొలగించడంతో బాటు, వాటిని తొలగించినట్లు ధృవీకరణ పత్రం ఇవ్వాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో ఆయా శాఖల అధికారులు, ఎం.సి.సి బృందాలు వెంటనే చర్యలను ప్రారంభించాయి. దీనిలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాల్లోని అనధికార రాజకీయ ప్రకటనలను తొలగించడంతోపాటు, రాజకీయ ప్రముఖుల విగ్రహాలకు ముసుగులు వేశారు. ప్రభుత్వ ప్రకటనలు, వాహనాలు, బోర్డులపై తొలగించడానికి అవకాశం లేని చోట, రాజకీయ నాయకుల చిత్రాలను కనిపించకుండా కప్పివేశారు. చిత్రాలపై స్టిక్కర్లను అంటించారు. గోడలమీద, విద్యుత్ స్తంభాలు పైనా ఉన్న రాతలు, ప్రకటనలను ముమ్మరంగా తొలగిస్తున్నారు. మున్సిపాలిటీల పరిధిలో హోర్డింగులు, బ్యానర్లు, స్టిక్కర్లు, ఫ్లెక్సీల తొలగింపు ప్రక్రియ జరుగుతోంది. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ఈ ప్రక్రియ యుద్ధ ప్రాతిపదికన నిర్వహిస్తున్నారు. ఇప్పటికే కొన్ని శాఖలు ఈ ప్రక్రియను పూర్తి చేసి, తమ శాఖలో మోడల్ కోడ్ అమలు చేసినట్లు సర్టిఫికేట్లు అందజేశాయి.

### ఆసుపత్రిలో మృతి చెందిన మహిళను

## సందర్శించిన బేబీ నాయనా



**బొబ్బిలి, మార్చి 17, మేజర్‌న్యూస్:** బొబ్బిలి పట్టణంలో గల పూల్ భాగ్‌రోడ్డు వెంకటకృష్ణ థియేటర్ దగ్గర గొల్లవీధికి చెందిన కొల్లి పార్వతి ని బొబ్బిలి నుంచి నారాయణపురం వెళ్లే ఆర్టీసీ బస్ ఆదివారం గుద్దివేయడం వలన ఆమె మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసు కున్న తెలుగుదేశం-జనసేన-బిజెపి పార్టీల బొబ్బిలి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి శ్రీ బేబినాయన బొబ్బిలి గవర్నమెంట్ హాస్పిటల్లో ఉన్న ఆమె మృతదేహాన్ని సందర్శించి జరిగిన సంఘటనను అధికార యంత్రాంగం వారిచే తెలుసుకుని ఆమెకు తగిన చేయాలని కోరుతూ పరామర్శించి రావడం జరిగింది.

# వైఎస్సార్ సీపీ ని ని వీడి తెలుగుదేశం పార్టీలో భారీ చేరికలు

- జగన్ పరిపాలన కు విసిగి తెలుగు దేశం పార్టీ లో చేరుతున్నారు: బేబీ నాయనా



**బొబ్బిలి, మార్చి 17, మేజర్‌న్యూస్:** వైసిపి ప్రభుత్వం లో జగన్ పరిపాలన కు విసిగి తెలుగు దేశం పార్టీ లో చేరుతున్నారని బొబ్బిలి నియోజకవర్గ ఇన్చార్జి ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) తెలిపారు. ఈ మేరకు ఆదివారం కోటలో పలు గ్రామాలకు చెందిన వైఎస్సార్ సీపీ ని వీడి తెలుగుదేశం పార్టీ లో చేరారు. పారాది పంచాయితీ బంకురు వలస గ్రామంలో గల ఎన్నో ఏళ్ళ నుండి వైసీపీ సీనియర్ నాయకులుగా పనిచేస్తున్న మత్స నాగేశ్వరరావు రాష్ట్రపార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి అల్లాడ భాస్కరరావు సమక్షంలో కార్యకర్తలతో కలసి నేడు బొబ్బిలి కోటలోకి బేబినాయన గారి వద్దకు వచ్చి టిడిపి తీర్థం పుచ్చుకోడం జరిగింది. అలాగే తెర్లాం మండలం పూనువలస పంచాయితీ, జె.కొత్తవలస గ్రామం నుండి సుమారు 30 కుటుంబాలు ఏలిస శివాజీ మాస్టర్ మరియు రెడ్డి ముకుందం నాయుడు మాస్టారు ఆధ్వర్యంలో వైసీపీని వీడి నేడు బొబ్బిలి కోటలోకి వచ్చి గౌరవ శ్రీ బేబినాయన సమక్షంలో ప్రస్తుత అధికార వైయస్సార్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగింది. వీరందరితో పాటుగా తెర్లాం మండల పార్టీ అధ్యక్షుడు నర్సుపల్లి వెంకటనాయుడు ఇతర ముఖ్య నాయకులు,కార్యకర్తలు అందరూ పాల్గొనడం జరిగిందని తెలిపారు. పార్టీ లో చేరిన వారందరికీ బేబినాయన కండువాలు వేసి ఆహ్వానించారు. పార్టీ లో చేరిన వారిలో జాడ దుర్గారావు (వార్డు మెంబర్),జాడ.అప్పలస్వామి, జాడ అప్పారావు,చిక్కాల.లక్ష్మీనారాయణ,జాడ సన్యాసిరావు, జాడ నారాయణరావు, అనిపోతుల రాము,జాడ.రాంబాబు, జాడ చిన్నప్పుడు,నేతేటి.రామారావు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అల్లాడ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

### మాజీ సర్పంచ్ సుధాకర్ సతీమణి మృతదేహాన్ని

## సందర్శించిన ఎమ్మెల్యే శంభంగి



**బొబ్బిలి, మార్చి 17, మేజర్‌న్యూస్:** బొబ్బిలి మండలం శివడవలస గ్రామంకి చెందిన వైఎస్ఆర్సీపీ నాయకులు మాజీ సర్పంచ్ శంబంగి సుధాకర్ సతీమణి జానకమ్మ గత కొంత కాలం గా అనారోగ్యంతో బాధపడుతు ఆదివారం ఉదయం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న గౌరవ శాసన సభ్యులు శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ఆయన సోదరులు శంబంగి వేణు గోపాల నాయుడు ఆమె పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బొబ్బిలి నియోజకవర్గ ఇన్చార్జి ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) తన అనుచరులతో కలిసి జానకమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

# జగనన్న సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష

## - జిల్లాను క్లీన్ స్వీప్ చేస్తాం

## - వైసీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్



నరసన్నపేట, మార్చి 17, మేజర్‌న్యూస్: నరసన్నపేట వైసీపీ అభ్యర్థిగా తనకు మళ్ళీ అవకాశం కల్పించడం పట్ల ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన నరసన్నపేట వైసిపి అభ్యర్థి ధర్మాన కృష్ణ దాస్. జగన్మోహన్ రెడ్డి పరిపా లన కాలంలో ప్రజలందరికీ అందించిన సంక్షేమమే వైసీపీ అభ్యర్థుల విజయ బావుటాకు శ్రీరామరక్షని, ప్రతి గడపగడపకు సంక్షేమా నందించి ప్రజలందరి హృదయాలలో నిలిచిన నేత జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ఈ రాష్ట్రానికి సీఎం అవుతారని, శ్రీకాకుళం జిల్లాలోఎంపీ స్థానంతో పాటు అన్ని శాసనసభ స్థానాలను వైసీపీ గెలుచుకోబోతుందని వైసీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ అన్నారు. ఒక బీసీ వర్గానికి చెందిన వ్యక్తికి అమితముగా గౌరవించి ఉపముఖ్యమంత్రిగా అవకాశం కల్పించిన జగనన్న రుణం తీర్చుకునేందుకు జిల్లాలోని అన్ని స్థానాలను గెలిచి బహుమతి అందజేస్తామని కృష్ణ దాస్ అన్నారు. ఇచ్చిన హామీల మేరకు ప్రతి ఒక్కరికి సంక్షేమాన్ని అందించి మేనిఫెస్టోలోని అంశాలను అమలు చేసి ప్రజా రంజక పాలనందించిన జగనన్న మళ్ళీ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా అవుతారని, నరసన్నపేట నియోజకవర్గంలో అఖండ మెజారిటీతో వైసిపి విజయం సాధిస్తుందని కృష్ణదాస్ అన్నారు.

### వేంపాడు చెక్ పోస్టును,ఫ్లయింగ్ స్క్వాడ్‌లను

## తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ



అనకాపల్లి, మార్చి 17, మేజర్‌న్యూస్: నక్కపల్లి మండలం వేంపాడు వద్దగల చెక్ పోస్ట్ ను ఆదివారం రాత్రి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ కె.వి. మురళీకృష్ణ తనిఖీ చేశారు. చెక్ పోస్ట్ గుండా వెళ్లే అన్ని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎన్నికల కోడ్ మొదలైన సందర్భంలో ఈ చెక్ పోస్ట్ ను తనిఖీ చేశారు. అనంతరం కశింకోట, ఎలమంచిలి, నక్కపల్లి లలో ఫ్లయింగ్ స్క్వాడ్ లను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ బి.విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ గెలుపే లక్ష్యంగా క్యాడర్ పనిచేయాలి

## - వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్



అనకాపల్లి (కసింకోట), మార్చి 17, మేజర్‌న్యూస్: అనకాపల్లి నియోజకవర్గంలో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ ఆదివారం విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా వైసీపీ గెలుపే లక్ష్యంగా క్యాడర్ పనిచేయాలని పిలుపునిచ్చారు. కసింకోట మండలం ఉగ్గినపాలెం గ్రామ సమీపంలో కసింకోట మండల పార్టీ అధ్య క్షులు మలసాల కిషోర్ గెస్ట్ హౌస్ నందు కసింకోట మండలంలో గల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. పల్లపు సోమవారం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు గౌతు నాయుడు ఆధ్వర్యంలో ఎద్దు అప్పారావు, గొంతిన నాయుడు, కుంచ ఉపేంద్ర, నారిపల్లి నానాజీ లకు పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనకాపల్లిలో శ్రీ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ భద్రావతి సమేత భవన్నారాయణ స్వామివార్ల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. కమిటీ సభ్యులు స్వాగతం పలికి ఘనంగా సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అనకాపల్లి, మూలపేట, ఊడేరు గ్రామాల్లో జరుగుతున్న వివిధ రజస్వల ఫంక్షన్లలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు

# గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం




విశాఖపట్నం, మార్చి 17, మేజర్ న్యూస్: సైబర్ నేరాలపై అవగాహనకు గీతం విద్యార్థుల వాక్ థాన్ సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇంజనీర్స్ (ఐ.ఇ.టి. ఇ) విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఆదివారం తేది.17.03.2024న బీచ్ రోడ్డు లో వాక్ థాన్ నిర్వహించారు. గీతం ఇ.ఇ.సి.ఇ. విభాగం అధిపతి ప్రొఫెసర్ భరణీ చంద్రకుమార్, ఐ.ఇ.టి.ఇ. విభాగం కన్వీనర్ బి.సెవెన్త్ లైన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరాలలో ప్రపంచంలో 80 వ స్థానంలో ఉన్నామని, ఏటా సైబర్ నేరాల సంఖ్య పెరుగు తోందన్నారు. వ్యక్తిగత సమాచారాన్ని సామాజిక మాధ్యమాలలో అపరిచిత వ్యక్తులతో పంచుకోవడం, ఆన్ లావాదేవీల విషయంలో జాగ్రత్తవ హించాల న్నారు. ప్రభుత్వ సైబర్ సెక్యూరిటీ విభాగాల సహాయం తీసుకోవాలని సూచించారు. సైబర్ సెక్యూరిటీ పై విద్యార్థులు పలు నినాదాలతో కూడిన బోర్డులను ప్రదర్శించారు. కార్యక్రమానికి విభాగం అధ్యాపకులు డాక్టర్ పి.రాజు, డాక్టర్. ఎస్.శారదారాణి సంధాన కర్తలుగా వ్యవహరించారు.

# చంద్రబాబు, జగన్, పవన్‌లు మోదీ భజన పరులు




విశాఖపట్నం, మార్చి 17, మేజర్‌న్యూస్: చంద్రబాబునాయుడు, జగన్మోహన్ రెడ్డి, పవన్ కళ్యాణ్ లు ప్రధాని నరేంద్ర మోడీ భజన పరులని గత పదేళ్లగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి చేసిందేమీ లేదని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా చైర్మన్ ఎం తులసిరెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం ఉదయం దాబాగార్డెన్స్ లోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖపట్నంలో రైల్వే జోన్, కాకినాడలో పెట్రోలియం కేరిడారు, పోలవరంతో పాటు పలు ప్రాజెక్టులను కేంద్ర పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఇక ప్రత్యేక హోదాను గాల్లోకి వదిలిందని ఈ మూడు పార్టీలు రాష్ట్ర ప్రయోజనాలు పక్కనపెట్టి మోడీ కీర్తనలతో కాలక్షేపం చేస్తున్నాయని అన్నారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపేందుకు ఈ భజన పరులు కనీస ప్రయత్నాలు కూడా చేయలేదని అన్నారు. ఇక రాష్ట్రంలోని వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం దోపిడీకే ప్రాధాన్యత ఇచ్చిందని రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి రుణాంధ్రప్రదేశ్గా మార్చేశారని అప్పులు కుప్పగా ఆంధ్రప్రదేశ్ తయారైందని అన్నారు. ఆఫ్ఘనిస్థాన్ లో తాలిబన్లు మాదిరిగా ఆంధ్రప్రదేశ్లో దుండగులు పెట్రేగి పోతున్నారని చెప్పారు.కేంద్ర, కేంద్ర రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు ప్రజలు సుఖంగా ఉంటారని చెప్పారు రాష్ట్రంలో ల్యాండ్ మాఫియాలు, బదుడే బాదుడని పేర్కొన్నారు ఈ సమావేశంలో కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీరామమూర్తి అధికార ప్రతినిధి జి. వెంకట్రావు, ఏబీఎన్ వర్మ, కుమార్ రెడ్డి , రాములు, తదితరులు పాల్గొన్నారు


